# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## ఈవిఎంలు బ్యాలెట్ యంత్రాల విషయంలో జాగ్రతలు పాటించాలి



2లో...




### నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్

## మార్గదర్శకాలను పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.



### సరిహద్దుల్లో

# గట్టి నిఘా

ప్రత్యేక తనిఖీ బృందాలు

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు

అందుబాటులోకి సి విజిల్ యాప్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకుగాను ఈనెల 9న ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకవైపు పోలీస్‌శాఖ, మరోవైపు టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఎన్నికల యంత్రాంగం నిఘా పెంచింది. ఎలాంటి ఆధారాలు లేకుండా నిత్యం తరలిస్తున్న డబ్బు, బంగారం, చీరెలు తదితర వస్తువులను పట్టుకొని సీజ్ చేస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరు అలర్ట్ అయ్యారు.

2 లో..

### పంపిణీ కేంద్రాలకు

## ఈవిఎంల తరలింపుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్యా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు కేటాయించిన ఈవిఎంల తరలింపుకు ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు.



2లో...

### శాంతియుత సమాజమే

## పోలీసుల లక్ష్యం

పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యమని, పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

మొదటి పేజీ తురువాయి..

అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,కుటుంబ సభ్యులకు పరామర్శ, విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ప్లాగ్ డేను జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,జిల్లా ఎస్పీ సన్‌ప్రతీ సింగ్, అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీంరావు పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ ఎస్పీ భీంరావు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1959వ సంవత్సరం అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో అక్సాయి చిన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న పోలీస్ జవాన్లపై చైనా ఆర్మీ వారు దాడి చేయడంతో పది మంది పోలీసులు అమరులయ్యారని, వీరి మరణానికి చిహ్నంగా ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటాము. పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది.ఈ సమాజం కోరుకునేది శాంతి,స్థిరత్వం, అభివృద్ధి,పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవా తత్పరతతో పని చేస్తుంది. శాంతి భద్రతల పరిరక్షణ,శత్రువులను అణచివేసే క్రమంలో, విధి నిర్వహణలో ప్రాణాలర్పించి, అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ప్లాగ్‌డేను నిర్వహిస్తోంది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ,





కార్యనిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బందికి పేరుపేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సంక్షేమం చూడడం, వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందజేసి వారికి మానసిక బలం చేకూర్చడమే పోలీసుల అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి. మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికి జోహారులు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన జిల్లాకు చెందిన 15 మంది పోలీస్ అమరులను ఎస్పీ మరోసారి గుర్తు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం 30 మంది పోలీస్ అధికారులు వివిధ రాష్ట్రాల నుంచి సెంట్రల్ పోలీస్ ఫోర్సెస్ నుండి లడక్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్దకు వెళ్లి 1959 అక్టోబర్ 21న అమరులైన పోలీసులకు నివాళులర్పించడం జరుగుతుంది.ఇందులో భాగంగా మన రాష్ట్రం నుండి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సంవత్సరం ఆగస్టులో ఆ యొక్క ప్రాంతాన్ని సందర్శించి అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ పోలీస్ అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజా అవసరాల కోసం సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించే పోలీస్ శాఖ చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు.శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు,భీంరావ్,డీఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, సురేష్, డివి రంగారెడ్డి, ఎస్‌బీ, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు, సిఐలు, ఎస్‌ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంపిణీ కేంద్రాలకు ఈవిఎంల తరలింపుకు ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తురువాయి..



శనివారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోడౌన్ నుండి నాలుగు నియోజకవర్గాల కొరకు ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలకు ఈవిఎం, సియు, వివిపాట్‌ల తరలింపు కొరకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోగా, శనివారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్ తెరిచి ర్యాండమైజేషన్ ప్రకారం ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేసుకోవడం జరుగుతుందని, ఆ తరువాత నియోజకవర్గాల వారిగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జూనియర్ కళాశాల, చోప్పదండి, కరీంనగర్‌లకు చెందినవి ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరిలించి భద్రపరచడం జరుగుతుందని, ఆ తరువాత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అబ్జర్వర్ పర్యవేక్షణలో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇంచార్జీ డీఆర్ఓ పవన్‌కుమార్, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎం.మోహన చారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్.శ్రీనివాస్, బిఎస్‌పి అనిల్ కుమార్, ఎంఐఎం అబ్బాస్ సమిలు పాల్గొన్నారు.

# ఈవిఎంలు బ్యాలెట్ యంత్రాల విషయంలో జాగ్రతలు పాటించాలి

మొదటి పేజీ తురువాయి..

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- ఈవిఎం గోడౌన్ స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించిన కలెక్టర్, ఎస్పి**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** ఈవిఎం, బ్యాలెట్ యంత్రల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. శనివారం సిరిసిల్ల వేములవాడ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను, సర్దాపూర్ ఈవిఎం గోడన్‌లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పరిశీలించారు. ప్రస్తుత సాధారణ ఎన్నికలలో వినియోగించాల్సి ఉన్న ఎలక్ట్రానిక్ యంత్రాల వివరాలు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదేశించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఎస్పి నాగేంద్ర చారి, రవికుమార్, సిఐలు ఎస్‌ఐలు అధికారులు ఉన్నారు.

# సరిహద్దుల్లో గట్టి నిఘా

మొదటి పేజీ తురువాయి..

అంతర్‌రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు కొనసాగిస్తున్నారు. గట్టి నిఘా ఉన్నప్పటికీ పలువురు నగదు, బంగారం, మద్యం తరలిస్తూ పట్టుబడుతున్నారు. సరైన ఆధారాలు చూపించకపోవడంతో కేసుల పాలవుతున్నారు. రెవిన్యూ య, ఎక్సైజ్, పోలీస్, అటవీ, ఐటి శాఖల అధికారులు ఈనెల 9 నుండి తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల కోడ్ అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.?? కేంద్ర, రా ష్ట్ర ఎన్నికల కమీషన్స్ ఆదేశాల మేరకుచెక్‌పోస్ట్‌ల వద్ద నిఘా విస్తృతం చేశారు. నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు స్టాటిటిక్ స, సర్వేలైన్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అంతేగాకుండా బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వ ఉంచి అక్రమంగా అమ్ముతున్న వారిపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు చర య్యలు చేపట్టారు. కేసులు కూడా నమోదు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేసే నిమిత ్తం సి విజిల్‌యాప్‌ను అందుబాటులోకి తెచా ్చరు. రాజకీయ పక్షాల అభ్యర్థులు నగదు, మద య్యం, ఓటర్లను ఆకర్షించేందుకు బహుమతులు పంపిణీ చేసినా ఈ యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచు ్చ. నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించినా, లౌడ్ సీ ్పకర్లు ఉపయోగించినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచు ్చ. గూగుల్ ప్లే , యాప్‌స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ యాప్‌ను ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానం చేశారు. 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియజేస్తారు. మైక్, సౌండ్ సిస్టమ్ అనుమతికి ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. వివిధ పార్టీల అభ్యర్థులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ర్యాలీలు నిర్వహించుకోవాలి. ఈ విషయంలో పోలీస్‌శాఖ, ఎన్నికల అధికారుల నిఘా ఉంటుంది. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఉపయోగించే సామాగ్రి ధరలు జిల్లా కమిటి నిర్ణయం మేరకు ఉండాలి. ఎన్నికల్లో ్ల పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని నమోదు చేయడానికి ఈ ధరలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈవిఎంలు, వివిప్యాడ్ స, ర్యాండమైజేషన్ పూర్తి గావించి స్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల వివరాలను సేకరించడంలో వ్యయ పరిశీలకుల పర్యవేక్షణ ఉంటుంది. ఒక్కొక్క అభ్యర్థి ప్రచారం నిమిత్తం రూ.40లక్షలు మాత్రమే ఖరు ్చ చేయాల్సి ఉంటుంది. ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు వ్యయ పరిశీలకులు రిజిస్టర్లను నిర్వహించాలి, ఖరు ్చల వివరాలు తెలియపరచకపోతే వ్యయపరిశీలకులకు నోటీసులు జారీ చేయనున్నారు. డిసెంబర్ 5 నుండి 2024 జనవరి 4వ తేది వరకు అభ్యర్థుల ఖరు ్చల వివరాలను తెలియపరచాల్సి ఉంటుంది. అదేవిధంగా డిజిటల్ లావాదేవీలను పరిశీలించడానికి ప్రత్యేక బ్యాకింగ్ సెల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. డిజిటల్ లావాదేవీలపై కూడా గట్టి నిఘా ఉంచి సమాచారం సేకరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ పంపిణీ, బహుమతులను ఓటర్లకు పంపిణీ చేయకుండా ఉండేందుకు ఎన్నికల యంత్రాంగం, పోలీస్‌శాఖ, టాస్ ్కఫోర్స్ బృందాలు డేగ కన్నుతో పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు జాగ్రత్తగా ఉండకపోతే కేసులపాలు కానున్నారు.

# నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటించాలి

మొదటి పేజీ తురువాయి..






శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమవాళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసిఎంసి, నగదు, బంగారం పట్టివేత, సి విజిల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాముగండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, డిసిపి ఎం.చేతనలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా, ఆఫ్ లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్ర స్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి, ఎంసిఎంసి ధ్రువీకరించాలని, ప్రతీ రోజూ ఎంసిఎంసి సువిధ యాప్, ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సువిధ యాప్‌లో దరఖాస్తుదారుడికి చేసుకున్న దరఖాస్తు స్టేటస్ తెలియకపోవడం వల్ల ఒకే దరఖాస్తు పలు మార్పు సమర్పిస్తున్నారని, సివిజిల్ యాప్‌లో సైతం సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, వీటిని పరిష్కరించాలని కోరారు. ఈ వీడియో సమావేశంలో డిసిఓ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# హుజురాబాద్‌లో 8లక్షల 96వేల రూపాయల నగదు పట్టివేత.. సీజ్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికలు సమయం మరింత దగ్గర పడుతుండడంతో దీనికి తోడు సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు వచ్చి, పోయే వాహనాల రద్దీని దేఘా కళ్లతో కనిపెట్టి, పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హుజురాబాద్ మండలం పర్కాల క్రాస్ రోడ్ వద్ద శనివారం ఉదయం పట్టణ సిఐ రమేష్, ఆయన సిబ్బంది, ఎన్నికల ఎస్ఎస్‌టీం సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఏపి36ఈఎ 5559 నెంబర్ గల మోటర్ సైకిల్‌ను ఆపి తనిఖీ చేయగా, అట్టి మోటర్ సైకిల్ నందు 8లక్షల 96వేల 90రూపాయల నగదు లభించింది. పట్టుబడిన సొమ్ముపై డబ్బు తీసుకువస్తున్న పాపయ్యపల్లి గ్రామానికి చెందిన సదాశివ్‌ను ప్రశ్నించగా, అట్టి డబ్బుకు సంబంధించిన ఎలాంటి ధృవపత్రాలు చూపించనందున, లభించిన నగదు మొత్తాన్ని ఎన్నికల అధికారులు సీజ్ చేసి, కరీంనగర్ ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీ అప్పగించినట్లు హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి, సిఐ రమేష్‌లు తెలిపారు. ఎవరైన ఎల క్షన్ కోడ్ అమలులో ఉండగా, 50వేల రూపాయల పైబడి ఉన్నచో వాటిని ఎలక్షన్ అధికారులు సీజ్ చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సిఐ రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు**

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అన్నివర్గాల పేదల సంక్షేమంకోసం నిరంతరం పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమనాయకుడు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషిచేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ జివి.రామకృష్ణారావు పిలుపు నిచ్చారు. శనివారం మానకొండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మానకొండూర్ మండల పరిధిలోని వన్నారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకుల సమావే శంలో పాల్గొన్న జివిఆర్ మాట్లాడుతూ రాష్ట్రాభి వృద్దికి అన్నివర్గాల ప్రజల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర ఏళ్ళుగా విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రైతుబంధు పథకానికి 10వేల నుంచి 16వేలకు పంపు, ఆసరా, వికలాంగుల పెన్షన్ల పెంపు, పేద మహిళలకు నెలకు మూడు వేలుగా ఆర్థిక సహాయం చేకూర్చు, గ్యాస్ సిలిండర్ ధరను 400కే అందించడం, పేదలకు 5లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఆర్థిక సహాయం అందించడం లాంటి పథకాలతో ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో గ్రామాల రూపు రేఖలు మారిపోయి అభివృద్ధిలో అనేక జాతీయ అవార్డులు దక్కడం మనకు గర్వకారణం అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మాయమాటలను నమ్మవద్దని కోరారు. బిఆర్ఎస్ పథకాలకు మహిళలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రమసమయి బాలకిషన్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ముందుగా మానకొండూర్ మండల కేంద్రంలోని ఎరుకల సంఘం కుర్ర వెంకటస్వామి, కుర్ర సంపత్, కుర్ర మల్లయ్య, బుర్ర తిరుపతి, లోకిని సారయ్య, కుర్ర రాజవ్వ, కుతాడి మల్లమ్మ, 70మంది మహిళలు జివిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే వన్నారంలో గ్రామంలో భారీ ఎత్తున వివిధ కులసంఘాల నాయకులు, యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జివి.రామకృష్ణారావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వన్నారం గ్రామసర్పంచ్ పోలాడి కవితవంశీధర్‌రావు, ఆకుల నర్సింగరావు, గుర్రం కిరణ్, నెల్లి మురళి, సీనియర్ నాయకులు పోలాడి రామారావు, గంగు రవి, పోలాడి వంశీధర్‌రావు, బాకారపు రాములు, తాళ్లపల్లి సంపత్, గడ్డి రాజు, ఆకునూరి లచ్చయ్య, మద్దెల లక్ష్మయ్య, పోలాడి యాదగిరిరావు, బాకారపు తిరుపతి, పోలాడి ప్రభాకర్‌రావు, పోలాడి వెంకట్‌రావు, బూస తిరుపతి, సంబ పర్వతాలు, జంగిలి రాములు, చిగురు రాజు, బనుక పర్శరాములు, బుద్దుల అంజయ్య, బుద్దుల స్వామి, జినుక రాములు, కొమ్ము రాజుల కొమురయ్య, బాకారపు ఓదెలు, పిట్టల రాజయ్య, ఆకునూరి రమేష్, మద్దెల నర్సయ్య, పాశం వేణు, తాళ్లపల్లి మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్దురాలు మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన గాలిపెల్లి లక్ష్మీనర్సమ్మ (85) అనే వృద్దురాలు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ చిర్ర సతీష్ తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గాలిపెల్లి లక్ష్మీ నర్సమ్మ వృదాప్యంలో అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పటించికొగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందిందని తెలిపారు. మృతురాలి కుమారుడు లక్ష్మీకాంతం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వేములవాడ చెరువులోకి చేప పిల్లలను వదిలిన మత్స్యకారులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని గుడి చెరువులో శనివారం స్థానిక మ త్స్యకారులు 67వేల చేప పిల్లలను వదిలారు. గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో పలు రకాల చేప పిల్లలను వదిలామని సంఘం అధ్య క్షులు పంపరి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూర పర్శ య్య, పారుపల్లి భూమయ్య, కూర ఎల్లయ్య తదితరులున్నారు.

## రాఘవపేట దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే కల్వకుంట్ల

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి మండపంను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సందర్శించి శనివారం దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను సేవా సమితి అధ్యక్షుడు దెశెట్టి రాములుతో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు.కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సేవా సమితి సభ్యులు మందుల మల్లేష్, ద్యాగ రాజశేఖర్, బైరి రాకేష్, బైరి రవికుమార్, అజయ్, విజయ్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గురిజెల లక్ష్మి నారాయణ, రైతు బంధు సమితి గ్రామఅధ్యక్షుడు దెశెట్టి నాగేష్, గురిజెల రాజేందర్, గ్రామస్థులు, భక్తులు, అమ్మవారి దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రూ. 4లక్షల 50వేల నగదు పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని నంది చౌరస్తా వద్ద పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భాగంగా ద్విచక్రవాహనదారుని వద్ద రూ. 4లక్షల 50వేలు పట్టుకున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుని వద్ద రూ. 4లక్షల 50వేలు గుర్తించామని, అట్టి డబ్బులకు సరైన ఆధారాలు లేకపోవడంతో అట్టి నగదును స్వాధీనం చేసుకొని ఎన్నికల నిఘా బృందానికి అప్పగించినట్లు వివరించారు.

## వట్టిమల్లలో నాటు బాంబు కలకలం

**-గడ్డిలో ఉన్న బాంబు తిని ఆవు మృతి**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో నాటు బాంబు కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన భూక్య రూపింగ్ అనే రైతుకు చెందిన ఆవును సమీపంలోని అడవిలోకి ఎప్పటిలాగే మేతకు తీసుకెళ్లారు. అడవిలో ఆవు మేత మేస్తున్న సమయంలో గడ్డిలో దాగి ఉన్న నాటుబాంబును నమలడంతో అదికాస్త పేలింది. దీంతో ఆ ఆవు నోరు పూర్తిగా ఛిద్రమైంది. కొద్ది సేపటికే ఆవు కాస్త మృతి చెందింది. వేటగాళ్లు అటవీ ప్రాంతంలో అటవీ జంతువుల కోసం పెట్టిన నాటుబాంబును తిని ఆవు చనిపోయింది. కొంత కాలంగా ఈ అటవీ ప్రాంతంలో వేటగాళ్లు జంతువులను వేటాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అటవీ జంతువుల సంరక్షణ కోసం అటవీ అధికారుల పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు అటవీ జంతువులను సంరక్షించాలని కోరుతున్నారు. ఈవిషయమై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## రాయపట్నం చెక్‌పోస్టు వద్ద రూ.2.63 లక్షలు పట్టివేత

ధర్మపురి,ప్రభాతవార్త :



ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్దంగా కొందరు వ్యక్తులు ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనాల్లో డబ్బును తీసుకెళ్తుండగా రూ.2, 63,700/- నగదును ధర్మపురి పోలీసులు పట్టుకున్నారు.మండలంలోని రాయపట్నం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా,కొందరు వ్యక్తులు తమ వాహనాల్లో తీసుకెళ్తున్న డబ్బులను సరైన ఆధారం లేకపోవడంతో వాటిని పట్టుకున్నామని ఎస్సైలు దత్తాద్రి,రామకృష్ణలు తెలిపారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలపై ఇంటింటికి కార్పొరేటర్ ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో ఆ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై శనివారం ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని సంజయ్ నగర్, జ్యోతినగర్, కృష్ణానగర్, పరుశ రాం నగర్, భగత్ సింగ్ నగర్, 5వ ఇంక్లయిన్ ఏరియాలో ఇంటింటికి కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అద్దూరు దుర్గయ్య, శనివారపు స్వాతి, అట్ల అరవింద్, రవి కిరణ్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్, బిజేపి పార్టీల నాయకులు

జూలపల్లి, ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీకి చెందిన నాయకులు గూలాబీ గూటీలో చేరారు. వీరిలో కాంగ్రెస్ మండల నాయకులు ఆకుల లక్ష్మీనారా యణ, వేలుమ నాయకుడు చెన్నమ నేని వెంకటేశ్వర్‌రావు, వేల్పుల ఒదెలు, బిజెపి మండల ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు రేశవేణి ఐలయ్య, యాదవ సంఘం అధ్య క్షులు అట్ల సంతోష్‌యాదవ్, యాదవ సంఘం నాయ కులు మెండే మల్లయ్య, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు సుంకేన పెల్లి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు దాడి రవిలకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్‌రెడ్డి, మండల పార్టీ గౌరవ అధ్యక్షులు కంది చొక్కారెడ్డి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు తమ్మడవేని మల్లేశం, మాజీ సర్పంచ్ పుల్లూరి కృపాకర్‌రావు, పుల్లూరి శ్రీనివాసరావు, సర్పంచ్ కీచులాట పల్లి కొత్త రవీందర్, మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు, మాజీ మార్కెట్ డైరెక్టర్ అనగోని శ్రీనివాస్, బిఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## మండలంలో జోరందుకున్న టిఆర్ఎస్ ప్రచారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని శనివారం మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేసి టిఆర్ఎస్ మ్యాని ఫెస్టోను ఓటర్లను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి పెద్దపల్లి ఎమ్మెల్యే గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు 16,000, పెన్షన్లు 5000, ఆరోగ్య స్కీం కింద 15 లక్షల వరకు ఉచిత వైద్యంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మయ్య, ఎక్స్ ఎంపిటిసి పల్లె శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, మల్లయ్య, గోపాల్, అక్షయ్, కుమార్, తీత్ కుమార్ లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జడ్పిటిసి కందుల సంధ్యారాణి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని తారక రామా నగర్ దుర్గా భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాన్ని డివిజన్‌లోని పలు మండపాలను రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తారక రాం నగర్ దుర్గా భవానీ కమిటీ సభ్యులు మేకల శంకర్ జయప్రద, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల మండప నిర్వాహకులతో డివిజన్‌లో ప్రజలతో కాసేపు ముచ్చటించారు. రామగుండం ప్రజలపై దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎడ్ల శ్రీనివాస్, సాంబమూర్తి, సురేష్, సుమన్, రాజబాబు, మనోహర సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్రగాయాలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో హన్మకొండకు చెందిన సౌమ్యశ్రీ అనే యువతికి తీవ్రగాయాలైనట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండకు చెందిన సౌమ్యశ్రీ, ప్రవీణ్ అనే ఇద్దరు తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్తుండగా మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు సౌమ్యశ్రీపై లారీ ఎక్కడంతో ఆమె రెండుకాళ్ల విరిగిపోయి తీవ్రగాయాలైనట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108వాహనంలో తీవ్రగాయాలైన యువతిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాల్లోశివపార్వతుల కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి శివపార్వతుల కళ్యాణం చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచ్ దారిశెట్టి రాజేష్, ఉపసర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గడ్డం ఆదిరెడ్డి, ఆదర్శ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్, మడిపల్లి కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల వద్ద మలదారులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పెగడపల్లి దుర్గాదేవి సేవాసమితి, కాల్వశ్రీరాంపూర్‌లోరామదండు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద కాల్వశ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ప్రత్యేక పూజలుచేశారు. సర్పంచులు తీగల స్వప్న నాగరాజు, ఆడెపు శ్రీదేవి రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజా కొమురయ్య, ఎంపీటీసీ సుమకం నిర్మల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నూనేటి కుమార్, ఉపసర్పంచ్ కరుణాకర్, మహిళలు ఉన్నారు.

# కోరుట్ల వార్త



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నునుగొండ విజయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల లక్ష్మణ్, ముంజరి గిరిగౌడ్‌తో పాటూ రాధారపు గణేష్‌లు వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చల్మెడ ఉచిత మెడికల్ క్యాంప్‌లతో గ్రామంలో చాలా మందికి లబ్ది చేకూరుతుందని, ప్రజలకు సేవ చేసే నాయకులే ఎమ్మెల్యేగా గెలువాలని బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభురాజ్ కిశోర్, ముజీబ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని సిరికొండ గ్రామంలో గత 26సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని దుర్గామాత ఐక్య సమితి నాయకులు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం ద్వారా మానసిక శక్తి సిద్ధించడంతో పాటూ సేవా దృక్పథం అలవవుతుందని, గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఐక్య సమితి సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా..

### -రూ.12 వేల ఆర్థిక సాయం

కోనరావుపేట, ప్రభాతవార్త



స్నేహితుని కుటుంబానికి ఆపదలో ఆదుకుకోవడంతో పాటు అండగా ఉన్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చ ఎందిన దుర్గ సత్తయ్య ఇటీవల మృతి చెందగా, పెద్ద కొడుకు చందు పదో తరగతి 2013–14 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు అండగా నిలిచారు. స్నేహితులందరూ కలిసి రూ.12 వేలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ స్నేహం అంటే కేవలం సంతోషాన్ని పంచుకోవడం మాత్రమే కాదనీ, ఆపదలో ఉన్న సమయంలో ఆదుకోవడమే నిజమైనా స్నేహమన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ప్రజాప్రతినిధులు సైతం అండగా ఉండాలని కోరారు.

# వాహన తనిఖీల్లో రూ.31,92,340 నగదు.. 200.51 లీటర్ల లిక్కర్ సీజ్

**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తు న్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.గడిచిన 24 గంటల్లో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం రూ.31,92,340/- నగదు, 200.51 లీటర్ల విలువ గల లిక్కర్ సుమారుగా అంచనా విలువ రూ. 1,02,244/-, ఇతర వస్తువులు సుమా రుగా అంచన విలువ రూ.21, 000/-, 102.830 గ్రాముల బంగా రం సుమారుగా రూ.6,22,835/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ఎవరైన కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ఎవరైనా ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే రసీదు, తగినపత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన,ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ మండల నాయకులు దమ్మ లక్ష్మరెడ్డి తండ్రి,ఎంపిటిసి మల్లారెడ్డి చిన్నాన్న దమ్మ లింగారెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం గ్రామానికి చెందిన దూడ ఆంజనేయులు అనారోగ్యంతో మరణిం చగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.వెంట ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి,సర్పంచ్‌లు లక్ష్మణ రావు,గంగాధర్‌గౌడ్,గ్రామ శాఖ దూడ వెంకటేష్, ఉపసర్పంచ్ నారాయణ,నాయకులు కడప లక్ష్మన్, పూర్ణ చంద్ర రావు, సాయిచరణ్, రాజు రావు, దామోదర్‌రావు, రాజేంధర్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన పైడిపల్లి కమలాకర్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

అత్యంత ప్రాధాన్యత గల ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకొని మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు.శనివారం తెలం గాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, యువతి, యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారానే ఒక మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు.ఈ దిశగా విద్యార్థులు, యువతీ,యువకులందరూ చైతన్యముతో ఓటు హక్కును వినియోగిం చుకోవడం బాధ్యతగా గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఉమ్మడి టిబిసి జెఎసి విద్యార్థుల సంఘం అధ్యక్షుడు దోనూరి భూమాచారి,ఆదర్శ మహిళా సంఘం అధ్యక్షురాలు వుప్పాల విజయ,సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, విద్యార్థులు, యువతి, యువకులు,పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించిన బిఎస్ఎస్ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో అమరవీరుల వీరుల స్తూపం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.నాయకులు మాట్లాడు తూ పోలీస్ అమరవీరుల దినోత్సవం 21 అక్టోబర్ 1959లో ఎస్సై కరీంసింగ్,20 మంది జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారిపై దాడి చేసి 10 మందిని హతమార్చింది.అప్పటి నుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తు న్నారన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం,వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు గోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడ వలసి రావడంతో పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా మారిందని తెలిపారు.ఈ సంవత్సరంలో మన దేశంలో విధి నిర్వహణలో 189 మంది వీరమరణం పొందారని వీరమరణం పొందిన వారందరికీ మనమందరం శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,కస్తూరి లక్ష్మరెడ్డి,గాదసు భూమయ్య, కొత్తకొండ బాలన్న,సంపత్‌రావు,ఎడమల వెంక న్న,రాజేశ్వర్‌రావు,బొందుకూరి శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి,సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎంసిఎంసి అనుమతులతో ప్రసారాలు నిర్వహించాలి

**మాస్టర్ ట్రైనర్ సుధీర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రచార కార్యక్రమాలను ఎంసిఎంసి అనుమతులతో ప్రసారాలు నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ సుధీర్ అన్నారు.శనివారం రోజున కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ హాల్‌లో జిల్లాలోని సిటికేబుల్ ఆపరేటర్లు,యజమానులకు ఎన్నికల నిబంధనల మేరకు ప్రసారాలు,అడ్వర్టైజ్ మెంట్లు నిర్వహించుటకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటి కేబుల్‌లో ప్రసారం చేసే వివరాలు,అడ్వర్టైజ్ మెంట్లకు ఎంసిఎంసి ముందస్తు అనుమతులు పొందాలని అన్నారు. సంబంధిత అనుమతులకు పూర్తి సమాచారంతో నిర్ణీత ప్రోఫార్మాలో ధరఖాస్తు చేసుకొనుటకు ఆయా అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ సిఈ ఓ రఘువరన్, డిపిఆర్‌వో ఎన్.భీమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో శ్రీ నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిది

ధర్మపురి,ప్రభాతవార్త :



విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని,పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని ధర్మపురి సిఐ రమణమూర్తి అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ధర్మపురిలోని పోలీస్ అమరవీరుల శాంతి స్తూపం వద్ద శనివారం పోలీస్ అమరులకు పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎస్సై దత్తాద్రి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుడు హఠాన్మరణం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు తిట్టే మహిపాల్ (35) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు.మృతుడు మహిపాల్ గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తూ జీవనం కుటుంబాన్ని కొనసాగిం చేవాడు.మృతి పట్ల గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి,గ్రామ ప్రజలు విచారణ వ్యక్తం చేశారు. మృతునికి భార్య,కుమార్తె గలదు. మరణంతో పండుగ పూట మృతుని కుటుంబంలో విషాదచాయలు నెలకొన్నాయి.

# కాళరాత్రి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఏడవ రోజు శనివారం అమ్మవారు కాళరాత్రి రూపంలో అమ్మవారికి పూలంగి సేవ అలంకరణలో అశేష జనవాహిని మద్య భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు.మాతలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణం, మణిదీపవర్ణన,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.స్తపహారతులతో కనకదుర్గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అన్నప్రసాదం భక్తులకు ప్రసాదించినట్లు కనుకదుర్గ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

- పథకాల ఆశజూపి మభ్యపెడుతున్నారు.
- మాజీ ఎమ్మెల్యే బిజెపినాయకులు ఆరేపల్లిమోహన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి పాలనలో మానకొండూర్ నియోజకవర్గంలో పదేళ్ళుగా అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే ,బీజేపి నాయకులు ఆరేపల్లి మోహన్ ఆరోపించారు. శనివారం తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, మొగిలిపాలేం, తదితర గ్రామాల్లో పర్యటించారు. వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో, బీజేపి కార్యకర్తలతో ఆరేపల్లి మోహన్ సమావేశమైయ్యారు. అనంతరం తిమ్మాపూర్ మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మండలంలోని నేదునూర్ లో పవర్ ప్రాజెక్ట్ కోసం వివిధ వర్గాలకు చెందిన ప్రజలనుండి సేకరణ చేసిన సుమారు 500 ఎకరాల భూముల గురించి గానీ సంబందిత ప్రాజెక్ట్ గురించి గానీ రామకృష్ణకాలనీ లో నిరుపేద రైతుల నుండి సేకరించిన భూములను వ్యాపారపరంగా వినియో ఆగించవద్దని అసెంబ్లీలో ఎప్పుడైన మాట్లాడినావా అంటూ ఎమ్మెల్యే ను పత్రికా ముఖంగా ప్రశ్నించారు. రామకృష్ణ కాలనీలో సుమారు 100 ఎకరాల భూములను ఎక్కువ ధరలకు అమ్ముకున్నప్పుడు వాటిపై వచ్చిన లాబాలను భూయజమానులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మీ, దళిత బందు, బీసీ లాంటి వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంది ప్రొసీడింగ్స్ ఇంకా లబ్దిదారులకు ఇవ్వలేదని అడిగారు. ఏదో ఒక పథకం ఇస్తామని ఆశజూపి ప్రజలను బీఆర్ఎస్ నాయకులు మభ్యపెడు తున్నారని ఆరోపించారు. గతంలో నేను చేసిన పనులే తప్ప వేరే కొత్త పనులు లేవని ప్రజలే గుర్తు చేస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆశీస్సుల మేరకు బీజేపీ తరుపున తాను ఎమ్మెల్యేఅభ్యర్ధిగా ఉంటాననే విషయాన్నిప్రజలకు తెలిసినప్పుడు వారంత తనకు పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటామని పేర్కొన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన వల్ల నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటు కవ్వంపల్లి సత్యనారాయణ కావచ్చు, రసమయి బాలకిషన్‌తో కావోచ్చు దళితులకు ఎటువంటి జరుగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అద్యక్షులు సుగుర్తి జగద్వీరా చారి, మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీటీసీతోడెంగా కొంరయ్య, మండల ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి వేల్పుల రవిందర్ యాదవ్, సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్, బిజేవైయం అద్యక్షులు గడ్డం అరుణ్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## బాలత్రిపురా సుందరి దేవిగా దర్శనం సామూహిక కుమారి పూజ

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీభక్త మార్కాండేయ దేవాలయం ఆవరణలో శ్రీచక్ర సమేత గాయత్రి మాత, శ్రీ గాయత్రి దుర్గాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి 7వ రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపురా సుందరి దేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. శనివారం ఉదయంనిత్యపూజ, మంత్రపుష్పం, నిర్వహించారు. సాయంత్రం వసంతోత్సవంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో నక్షత్ర హారతి స్వీకరించి భక్తులు ప్రత్యేక పూజలుచేశారు. దేవి శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారి సన్నిధిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాతకు కుంకుమార్చన

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం దుర్గామాత అమ్మవారు శ్రీ మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సాముహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. నవదుర్గ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరేళ్ళ హేమలత దేవేందర్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బాస శ్రావణ్, ఆలయ అర్చకుడు నగునూరి వెంకటేశ్వర చారి, నవదుర్గ ఉత్సవ కమిటి సభ్యులు ఆకుల గోపాల్, బోడ రమేష్, ఆకుల భోజేందర్, బోడ రాజు, రాజేశుని రాజకుమార్, రాజేశుని భూమన్న, చిట్యాల దిలిప్, నేరేళ్ళ సాగర్, భక్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## సున్నం మల్లమ్మ సార్మక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ అత్తమ్మ సున్నం మల్లమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా ఆమె సార్మకార్థం విజయదశమి పండుగ సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌లో గ్రామానికి చెందిన 8 జట్లు పాల్గొనగా టోర్నమెంట్‌ఋ స్థానిక నాయకులు సున్నం సత్యం, యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న, నాయకులు దెశెట్టి రాజరెడ్డి, మాజీ కెడిసిసి జిల్లా డైరెక్టర్ ఆరె రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ఆసతి పెద్దరాజంలు టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరె రమేష్, బర్మ నాగేష్, పెంట మహేష్, ఆరె సురేంధర్, కల్లెడ నరేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ ఆర్టీసి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న రెబ్బటి రాజశేఖర్

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన రెబ్బటి రాజశేఖర్ యాదవ్ హైదరాబాద్‌లోని లోటస్‌ఫాండ్‌లో గల వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో రాష్ట్రప్రచార కమిటి అధ్యక్షుడు నీలం రమేష్‌తో కలిసి వైఎస్సార్‌టిపి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం దరఖాస్తు చేసుకున్నారు. కాగా రెబ్బటి రాజశేఖర్ జగిత్యాల జిల్లా వైఎస్సార్‌టిపి జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షుడిగా వ్యవహరిన్నాడు.

## వైభవంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం

మల్లాపూర్ – ప్రభాతవార్త :



మండలంలోని సాతారాం గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో గ్రామంలో పురోహితులు దూపం శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారికి అష్టోత్తర (108) కలశ అభిషేక ఆరాధన పూర్వక శ్రీ పార్వతి రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం శనివారం అంగ రంగ వైభవంగా నిర్వహిం చారు. అలాగే అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పూడు తమపై ఉండాలని భక్తులు, గ్రామస్థులు, నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, విగ్రహా దాత బడే రాజయ్య అంజమ్మ, ఉదయ్‌కుమార్, గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ పోతర్ల ప్రవీన్, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చండి హోమం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు సంఘంలో శనివారం అమ్మవారి సమక్షంలో చండి హోమం నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చండి హోమం తదితర పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో చండి హోమంలో పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులయ్యారు. చండి హోమం పురస్కరిం చుకుని మహిళలు అమ్మవారికి మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## క్రికెట్ విజేతలను బహుమతులు ప్రధానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన జిపిఎల్ సెషన్-4 క్రికెట్ టోర్నమెంట్ విన్నర్, రన్నర్ విజేతలకు శనివారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు బహుమతులు ప్రధానం చేశారు. నాల్గు రోజులుగా పోటీలు జరుగుతుండగా ఫైనల్‌లో మండల కేంద్రానికి చెందిన హన్‌మాన్‌నగర్ టీం మరియు జిసిటీ ఫైనల్‌లో తలపడగా విన్నర్‌గా జిసిటి టీం గెలుపొందగా, రన్నరఫ్‌గా హన్‌మాన్‌నగర్ టీం గెలుపొందింది. గెలుపోందిన విజేతలకు బహుమతులు సర్పంచ్ చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, ఆర్గనైజర్స్ ఫీరోజు, చందు, జునైదు, జావీద్, శ్రీకాంత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి, దశలవారీగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే తనయుడు ప్రశాంత్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి కోరారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని, అదే విధంగా ఈ మధ్యలో పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రాష్ట్ర సిఎం కేసీఆర్ తనయుడు రాష్ట్రమంత్రి కేటిఆర్ తో దాసరి మనోహర్ రెడ్డిని గెలిపిస్తే కొలనూర్ గ్రామాన్ని మండలం చేస్తామని బహిరంగ సభలో ప్రకటించారని అన్నారు. కొలనూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, పెద్దపల్లి నుండి కొలనూర్ మీదుగా ఓదెల వరకు డబుల్ రోడ్డు బడ్జెట్ చేశారని, దీనిని ప్రజలు గమనించాలని వారన్నారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, పెద్దపల్లిలో మనోహర్ రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, ఏఎంసి వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, స్థానిక సర్పంచ్ సామ మణెమ్మ శంకర్, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ సతీష్, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ధర్మకర్త చింతం మొగిళి, గ్రామ శాఖ అధ్యక్షులు ఓదెల నరేందర్, యూత్ అధ్యక్షులు అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండారి ఐలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మద్దెల కమల నర్సయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పోతర్ల శ్రీనివాస్, ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# దోపిడి అరాచకాలకు పాల్పడుతున్న టీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**
**మల్లుపల్లి, రాజేశ్వర్‌రావునగర్ గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌లో చేరిక**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తొమ్మిది సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడి, అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యా రంటీ పథ కాలపై గంభీరావుపేట మండలం మల్లు పల్లి, రాజేశ్వర్‌రావునగర్ గ్రామా లలో ప్రచారం నిర్వహిం చారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ రాష్ట్రంలోని టీఆర్ఎస్ ఆగడాలకు విసుకు చెందిన ప్రజలు ప్రభు త్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రావడంతోనే తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపైన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి సంతకం చేయడం జరుగుతుందన్నారు. సబండ వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించే ప్రతీ ఒక్కరు చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, మల్లుపల్లి, రాజేశ్వం రావునగర్ గ్రామశాఖ అధ్యక్షులు గంగాధర్‌గౌడ్, దేవయ్య, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు పిట్ల వెంకటి, కిషన్‌గౌడ్, ఎర్ర వేణు, సత్యం, పంతం సురేష్, గుర్రం రాజుగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాదుల్లాలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీలోకి చేరిన వారికి కెకె ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కోరంలేక వాయిదా పడ్డ మండల సర్వసభ్య సమావేశం

**సమావేశానికి హాజరు కాని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




కోరంలేక గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించ తలపెట్టిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకాలేదు. మండల వ్యాప్తంగా 13 ఎంపీటీసీలు, 21 గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, జడ్పీటీసీకి గాను ఎంపీపీ మినహా ఏ ఒక్క సభ్యులు సమావేశానికి హాజరుకాలేదు. 11 గంటలకు జరుగాల్సిన సమావేశం కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. కొన్ని శాఖలు వినహా వివిధ శాఖలకు చెందిన అధికారులు సైతం సమావేశానికి హాజరుకాలేదు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన 150 మంది యువకులు, రైతులు, మహిళలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువత ముందుండి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ సింగల్ విండో చైర్మన్ ముసుకు ముకుంద రెడ్డి, ఎంపిటిసి మేకల గణేష్, సింగల్ విండో డైరెక్టర్ అజయ్ రెడ్డి, బొంతల సురేందర్ రావు, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తహశీల్దార్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని మండల కార్యాలయాల ఆవరణలో హనుమాన్ ఆలయం వద్ద అలాగే మండల కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర ఆలయం వద్ద దేవి నవరాత్రులను పురస్కరించుకుని లలిత సహస్రనామాలతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ బి. యాకన్న దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కుంకుమార్చన లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, డిప్యూటి తహశీల్దార్ అనిల్, ఆర్ఐ రాజేందర్, భవాని దీక్ష భక్తులు, మహిళలు, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్ధికుంటలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మద్ధికుంట గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం దుర్గాదేవి శ్రీలలితాత్రిపుర సుందరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సొసైటీ అధ్యక్షడు నల్ల గోవిందారెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో రెండు గేదెల మృతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులకు చెందిన రెండు గేదెలు శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందాయి. వివరాళ్లోకి వెళితే.. ఇందిరానగర్‌కు చెందిన నీరటి రవీంధర్‌కు చెందిన సుడి గేదే, భూరం మోహన్‌కు చెందిన పాడి గేదెలు రెండు సాయిబాబా గుడి సమీపంలో గడ్డి మేస్తున్న సమయంలో ఓ వ్యక్తి వ్యవసాయ మోటార్‌కు ఉపయోగించే కరెంట్ వైర్‌ను ఆజాగ్రత్తగా ట్రాన్స్‌ఫార్మర్ పోల్ నుండి భూమికి అనుతున్నంత ఎత్తులో కరెంట్ వైర్ పక్కనే ఉనన్న కంపౌండ్ ఇనుప జాలికి తగలి ఉండడంతో మేత మేస్తున్న గేదెలు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు వాటి విలువ ఒక్కొ గేదెకు సుమారు లక్షపై చిలుకు విలువ ఉంటుందని పశు వైద్య సంచాలకులు తెలిపారు.

# పాడి వారి ఇంటిలో.. సద్దుల బతుకమ్మ సందడి

- తరలివచ్చిన ఎంపిపిలు, మున్సిపల్ కౌన్సిలర్లు - సంబరంగా సద్దుల బతుకమ్మ ఆటలు





**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఒకనాడు 50సంవత్సరాల క్రితం కరీంనగర్, వరంగల్ జిల్లాలలో వీణవంక సుదాకర్ రెడ్డి, ఊరఫ్ పాడి సుదాకర్‌రెడ్డి అంటేనే పండుగలకు, పబ్బాలకు చుట్టు రెండు వందల గ్రామాలకు ఆతిథ్యం ఇచ్చే సాంప్రదాయం అది. అలాంటిది. చాలా కాలం తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికల రంగంలో పోటీ చేస్తున్నాడు సద్దుల బతుకమ్మ పండుగకు ఒకరోజు ముందే శనివారం వీణవంక మండల కేంద్రంలోని, ఆనాడు వీణవంక సుధాకర్‌రెడ్డి నివసించిన ఆ ఇంటి ప్రాంగణంలో ఇనాడు కౌశిక్‌రెడ్డి సతిమణి పాడి శాలిని రెడ్డి ఆహ్వానం మేరకు వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక, హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని, హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గెండె రాధికలు ప్రత్యేక ఆహ్వానితులుగా హజరైయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత సద్దుల బుతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగగా, వైవిద్య భరితంగా జరుపుకుంటున్నాము. పాడి వారి ఇంట్లో సాంప్రదాయ బద్దంగా సప్త వర్ణాల పుష్పాలతో గౌరి దేవి పాటలను ఆలపిస్తూ, భక్తి శ్రద్దలతో పువ్వులనే దేవతలుగా పూజిస్తూ, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ ఆడపడుచులకు ముందస్తుగా బుతకమ్మ వేడుకగా శుభకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటి ప్రాంగణంలోని మైదానంలో తరలివచ్చిన మహిళలతో బతుకమ్మ పాటలు, అంబరాన్నంటే సంబరాలతో అందరు కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు పొనగంటి విజయలక్ష్మి, మద్ది లావణ్య, సుగుణ, కొయ్యడ శ్రీదేవి, నీల లక్ష్మి, రాజేశ్వరితో పాటు గ్రామంలోని వందలాది మంది మహిళలు ఆడిపాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

- పంటలకు మద్దతు ధర,రూ.2 లక్షల రుణమాఫీ
- కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే బిసి కులగణన చేపడుతాం
- తెలంగాణ ప్రాంతంలోని నిరుద్యోగుల హక్కుల సాధనకు కులగణన బాట వేస్తుంది
- రాహుల్‌గాంధీ పర్యటన కాంగ్రెస్‌లో ఉత్తేజం నింపింది.
- రాహుల్ గాంధీ వ్యక్తిత్వం నిరాడంబరత అంకితభావం యువతకు స్ఫూర్తి
- చక్కెర కర్మాగారం ఎప్పుడు మూసివేశారో తెలుసుకొని మాట్లాడాలి
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చక్కెర కర్మాగారాన్ని పునఃప్రారంభిస్తాం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రచారంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ జగిత్యాల రోడ్‌షోకు వివిధ గ్రామాల నుండి వేలాదిమంది కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు.రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్‌పార్టీలో నూతన ఉత్తేజం ఉత్సాహం నింపిందన్నారు.సాధారణ పౌరుడిగా దోసలు వేసి,ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న రాహుల్‌గాంధీ వ్యక్తిత్వం గొప్పదని,రాహుల్ పర్యటన ఉత్సాహానిచ్చిందని,రాహుల్ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువాదం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని,రాహుల్ మాటలు ప్రజల గుండెలకు హత్తుకునేలా సాగిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బలహీన వర్గాల కులగణన చేపట్టి రిజర్వేషన్లు 25 శాతం నుండి 40 శాతం రిజర్వేషన్లు పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.మైనార్టీ,అల్ప సంఖ్యాకవర్గాల రిజర్వేషన్లు కూడా పెంచాలని,కులగణన చేపడితే రిజర్వేషన్ల పెంపు సాధ్యమైతుందని అన్నారు.సిఎం కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కుల గణన జరిగేదని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు బిసి కుల గణనపై అంకితభావం కొరవడిందని విమర్శించారు.విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్ల శాతం అమలు సాధ్యమవుతుందని,కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల కుల గణనకు కట్టుబడి ఉందన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగైతాయని భావిస్తే,దశాబ్దా కాలంలో ఉద్యమ ఆకాంక్షల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమే సామాజిక తెలంగాణ నిర్మాణం అయితే వాస్తవంగా రాష్ట్రంలో కొనసాగుతున్న పెట్టుబడి దారి పాలన,నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి,సామాజిక తెలంగాణ ఏర్పాటు దిశలో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా దళితులకు కేవలం విద్య,ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో నిర్దేశించబడింది.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సబ్ప్లాన్ రూపొందించామని అన్నారు.2021-22లో ప్రతి నియోజకవర్గానికి కేవలం 100 మందికి దళితబంధు అమలు చేశారని,2022-23లో 1500 మందికి దళితబంధు అమలు చేసేలా రూ.17,700 కోట్లు బడ్జెట్ కేటాయించి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని అన్నారు.2023-24లో మరోసారి 1500 మందికి దళితబంధు అమలు చేస్తామని బడ్జెట్లో రూ.17,700 కోట్లు కేటాయించి ఆరు నెలలు గడిచినా,ఇంత వరకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి చేయలేదని,2018లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్‌బెడ్‌రూం లేదని,స్వంత స్థలాల్లో ఇంటి నిర్మాణం లేదని అన్నారు.గృహ నిర్మాణం కింద లబ్దిదారులకు కూడా ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని,ఐదేళ్ల కాలంలో మొదటి నాలుగేళ్లలో బలహీన వర్గాలకు నిధుల కేటాయింపు శూన్యమని అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్నాయని నియోజకవర్గంలో 300 మందికి బిసిబంధు ఇచ్చారని,ఏడాదికి 60 మంది చొప్పున కేవలం బిసిలకు రూ.60 లక్షలు కేటాయించడం బిసి బంధు పథకం కింద ఇవ్వడం దారుణమన్నారు.బిసిల జనాభా ఉన్నదెంత మీ కేటాయింపులు ఎంత ఇది కాదా బలహీన వర్గాలపై కెసిఆర్ వివక్ష అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిలదీశారు.వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న మూసివేసిన కర్మాగారాన్ని పునఃప్రారంభిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ హాయంలో చక్కెర కర్మాగారం ఎందుకు ప్రారంభించలేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.2014లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే చెక్కెర కర్మాగారం మూతపడిందని,టిడిపి పాలనలో చక్కెర కర్మాగారంలోని 51 శాతం ప్రభుత్వ వాటా విక్రయించి,ప్రైవేట్ పరం చేశారన్నారు.వరిధాన్యానికి ప్రతి క్వింటాళ్లకు రూ.500 ఇస్తామని చెప్పినం.చతీస్‌ఘడ్‌లో ఇస్తున్నామని,తెలంగాణలో కూడా ఇస్తామని,పసుపు ఉత్పత్తి వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని రూ.12 వేల నుండి 15 వేలు మద్దతు ఇస్తామని అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేతో తెలంగాణ సమాజ స్వరూపం అద్దం పట్టినట్లు కనబడుతుందని,తెలంగాణలో చేపట్టే సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కొలబద్దగా మారుతుందని కెసిఆర్ చెప్పారు.బలహీనవర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం,సంక్షేమం కోసం చేపట్టేందుకు సలహాలు,సూచనల కోసం 2018లో తెలంగాణ రాష్ట్రం నుండి చట్ట సభలకు ఎంపికైన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు రెండు రోజుల పాటు సమావేశంలో చర్చిస్తే, సూచనలు చేస్తే ఐదేళ్ల గడుస్తున్నా,నేటికి వేదిక బహిర్గతం చేయడం లేదు. సమగ్ర కుటుంబ సర్వే నివేదికను బహిర్గతం చేయాలని సిఎం కెసిఆర్ చెప్పాలని ఎమ్మెల్సీ కవితకు జీవన్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి సత్యం,గిరి నాగభూషణం, బండ శంకర్, దుర్గయ్య, గంగారెడ్డి, భూమారెడ్డి, మన్సూర్, ధర రమేష్, కార్యకర్తలు తదితరులున్నారు.



# పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా సిపి రెమా రాజేశ్వరీ హజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, వివిధ సంఘటనలలో ఉగ్రవాదులచే అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం అసువులు బాసిన 189 మంది పేర్లను గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు చదివారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి సిపి, అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో 189 మంది తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళి అర్పించడం జరిగింది. అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించుకోవడం జరిగిందని అన్నారు. పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, కుటుంబాల సంక్షేమాన్ని, వారికి ఆర్థిక, ప్రయోజనకరమైన సర్వస్వం లభింపజేయడం, వారి పిల్లలకు ఎడ్యుకేషన్ ఉద్యోగ పరంగా సపోర్ట్ చేస్తూ ప్రతి ఒక్క సమయంలో వారికి అండగా ఉంటామని అన్నారు. ప్రజల, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ కమీషనరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బంది కోసం రామగుండం సిపి పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ వెల్ఫేర్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, సైబర్ క్రైం ఏసిపి రాజేష్, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసిపి వెంకటేశ్వర్లు, ఏసిపి ఏఆర్ మల్లికార్జున్, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్లు, కమీషనరేట్ పోలీసు సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఏఓ నాగమణి, సిసి మనోజ్ కుమార్, ఏఆర్, సివిల్ పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై అధికారులతో సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు నిర్వహించనున్న 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2022లో కమిటీ సభ్యులు తనిఖీ వస్తున్న క్రమంలో ఏరియాలో వార్షిక రక్షణ పక్షోత్సవాలలో ఏరియాలో చేయాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఓసిపి 3 మేనేజర్ డి.రమేష్, ఓసిపి 3 రక్షణాధికారి భరత్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఎస్ఇ వర్క్‌షాప్ రాంరెడ్డి, ఎస్ఇ పవర్ సిస్టం నర్సిమ్ములు, వకీలుపల్లి రక్షణాధికారి రాం కుమార్, సంక్షేమాధికారిఓంకారి బాబు తదితరులున్నారు.



# దుర్గమాత మండపాలను సందర్శించిన కొత్త జయపాల్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకుడు కొత్త జయపాల్ రెడ్డి కరీంనగర్‌లోని పలు దుర్గమాత మండపాలను సందర్శించారు. పాత బజార్‌లోని వాయుపుత్ర యూత్, చిన్న హనుమాన్ టెంపుల్, మంగల్ వాడ, టవర్ సర్కిల్, కిసాన్ నగర్, న్యూ దోబీ వాడ రజక సంఘం, పలు ప్రాంతాల్లోని దుర్గమాత మండపాలను ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల నిర్వాహకులు, యువకులు, కాలనీ వాసలు కొత్త జయపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. మండపాల వద్ద ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముచ్చటించారు. ఆయా ప్రాంతాల్లో కొత్త జయపాల్ రెడ్డికి కాలనీ ప్రజలు తమ మద్దతును ప్రకటించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇటీవల రాహుల్ గాంధీ కరీంనగర్ పాదయాత్రలో జరిగిన తోపులటాలో గాయపడ్డ అశోక్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనిల్‌ను పరామర్శించి, యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు, కొత్త జయపాల్ రెడ్డి అభిమానులు ఉన్నారు.

# బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ మండల, జోన్‌ల ఇంచార్జ్, ఇంచార్జ్‌ల నియామకం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, కొత్తపల్లి మండలాలకు, నగరంలోని వివిధ జోన్‌లకు, కొత్తపల్లి టౌన్‌లకు ఇంచార్జ్, కో ఇంచార్జ్‌లను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు. ఈ మేరకు శనివారం రాత్రి నియమకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ ఈస్ట్ జోన్‌కు ఇన్చార్జిగా బాస సత్యనారాయణ రావు, కో ఇన్చార్జిగా ఎండి.ముజీబ్, వెస్ట్ జోన్‌కు గుగ్గిలపు రమేష్, గుంజేటి శివకుమార్, సెంట్రల్ జోన్‌కు బండ రమణారెడ్డి, జానపట్ల స్వామి, నార్త్ జోన్‌కు దురిశెట్టి సంపత్, జాలోజు చిట్టిబాబు, సౌత్ జోన్‌కు బంగారు రాజేంద్రప్రసాద్, బండారు గాయత్రి, కరీంనగర్ రూరల్‌కి సాయిని మల్లేశం, తోట సాయి కృష్ణ, కొత్తపల్లి టౌన్‌కు దాసరి రమణారెడ్డి, ఎడమ సత్యనారాయణరెడ్డి, కొత్తపల్లి రూరల్‌కు దూబాల శ్రీనివాస్, జాడి బాల్‌రెడ్డిలను నియమించారు. ఆయా ప్రాంతాల్లో నూతన ఇన్చార్జిలు, కో ఇన్చార్జిలుగా నియమితులైన బీజేపీ బాధ్యులందరూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సూచించారు.

# రాహుల్ గాంధీ అవగాహన రహిత మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారు

**- రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**
**- ఎమ్మెల్సీ కవిత**




**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ అవగాహన రహిత మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారాని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడ రావని అధికారంలోకి వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కవిత తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాదని ,ఎలక్షన్ గాంధీ అని ఎలక్షన్ సమయంలో రేవంత్‌రెడ్డి రాసిచ్చిన తప్పుడు స్క్రిప్ట్‌ను మక్కికి మక్కి చదివి రాహుల్ గాంధీ నవ్వుల పాలవుతున్నాడాని తెలిపారు. ఇప్పటికే సకల జనుల సరే ్వ పేరిట ఎప్పుడో సర్వే చేసి బిసిలకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తన పెద్దరికాన్ని మరిచి బతుకమ్మపైన తన పేరుతో ఎలిజబెత్ రాణి, లిక్కర్ రాణి అంటూ మాట్లాడి ఆయన గౌరవాన్ని కొల్పొయారాని తెలిపారు. జీవన్‌రెడ్డికి సీనియారిటి ఉంది తప్ప మర్యాదపూర్వకంగా నడుచుకునే ప్రవర్తన లేదని ఎలక్షన్స్‌లో గెలిచేందుకు దిగజారి మాట్లాడవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించారాని తప్పుడు సమాచారం అందిస్తున్నారాని నిజాం షుగర్ ఫ్యాక్టరీ 1937లో నిజాం ప్రభువు షుగర్ ఫ్యాక్టరీని నెలకొల్పారాని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటించి 11రోజులు సైలెంట్ కావడంతో వందలాది మంది తెలంగాణ బిడ్డల చావుకు సోనియాగాంధీ కారణమైందన్నారు. తెలంగాణ విభజన హామీలను బిజెపి నెరవేర్చకపోతే పార్లమెంట్‌లో బిఆర్ఎస్ ఎంపిలు పోరాటాలు చేస్తే తల్లి కొడుకులు ఏం మాట్లాడలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఎన్ని తప్పుడు మాటలు మాట్లాడిన , బిఆర్ఎస్ పై దుష్ప్రచారం చేసిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిల్లో లేరని ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారాని తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపించింది ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనని త్వరలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కూడా బిఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్, వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు ఆత్మహత్యలు వద్దు

**- అధికారంలోకి వస్తే టిఎస్పీఎస్సీని రద్దు చేస్తాం**
**- నిరుద్యోగుల ఆత్మహత్యలు బిఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత**
**- త్వరలో బిఎస్పీ రెండో జాబితా విడుదల**
**- జనాభా నిష్పత్తి ప్రకారం బిసిలకు సీట్లిస్తాం**
**- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఎస్పీ అధికారంలోకి వచ్చిన తొలిరోజే టిఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేస్తూ,తొలి సంతకం చేస్తామని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.జగిత్యాలలో పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.గ్రూప్ 2 వాయిదా పడిందన్న కారణంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక మృతిని కెటిఆర్ రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు.మీడియాకు అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు.అబద్దాల్లో కెసిఆర్ ఏక్ నంబర్ అయితే ఆయన బేటా కేటిఆర్ దస్‌నెంబర్ అని అన్నారు.లక్షల మంది నిరుద్యోగుల నోట్లు మట్టి కొట్టిన టిఎస్పీఎస్సీ బోర్డును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్నారు.కెసిఆర్,కెటిఆర్ బంధువులు ఇంటెలిజెంట్ ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నారని ఆరోపించారు.ఆసిఫాబాద్ ఎస్పీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు కొమ్ముకోస్తున్నారనన్నారని ఆరోపించారు.మెడికల్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అంబులెన్స్ ద్వారా డబ్బుల పంపిణీ జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.అధికారపార్టీకి కొమ్ముకొస్తున్న ఎన్నికల అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.ఆప్‌కి బార్ కిసాన్ సర్కార్ అంటూనే రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా,రైతుల నోట్లో మట్టి కొట్టిన కెసిఆర్‌ను చిత్తుగా ఓడించాలన్నారు.రైతుబంధును భూస్వాములకు ఇస్తున్నారే తప్పా కౌలురైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.బిఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ రూపొందిస్తామన్నారు.భూమిలేని ప్రతి నిరుపేదకు ఎకరం భూమి పంచుతామన్నారు.అన్ని పార్టీలకు భిన్నంగా బిఎస్పీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందని ప్రకటించారు.జవహార్ రోడ్డు వెడల్పును గెలిచిన 6 నెలల్లో పూర్తి చేస్తానన్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.దళితబంధు లబ్దిదారుల నుంచి ఎమ్మెల్యే అనుచరులు రూ.2 లక్షలు లంచం తీసుకొని లబ్దిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు.నూకపల్లి శివారులో 4000 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అక్రమంగా ఎమ్మెల్యే అనుచరులకు కేటాయించారు తప్పా అర్హులకు ఒక్కటి దక్కలేదన్నారు.జగిత్యాల మెడికల్ కాలేజిలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఇసుక దందాలో అక్రమాలు,మున్సిపల్ కాంట్రాక్టు పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి బిఎస్పీ కండువాలు కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# ఎంతో అక్కటుకున్న స్టార్ మహిళ ప్యారిస్ లేస్-2023



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని విద్యానగర్ ప్యారిస్ లేస్‌లో శుక్రవారం బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్టార్ మహిళ 2023 ప్యాషన్ షో జరపడం జరిగిందని ప్యారిస్ లేస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు కోట సతీష్‌కుమార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మన తెలుగు సాంప్రదాయ పద్ధతిలో జరిగే బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం సాంప్రదాయ స్టార్ మహిళ ఫ్యాషన్ షో కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ యొక్క పోటీలలో 13 సంవత్సరాల వయసు నుండి 19 సంవత్సరాలు, ప్రిన్సెస్‌కు 20 సంవత్సరాలు పైబడిన తెలుగింటి అతివలు, ఆడపడుచులు ఈ యొక్క స్టార్ మహిళ ఫ్యాషన్ షో 2023 ప్రోగ్రాంలో పాల్గొన్నారని అన్నారు. ఈ యొక్క పోటీలలో ప్రత్యేక జడ్జిలుగా వ్యవహరించిన డాక్టర్ ఆకుల శైలజ, డాక్టర్ ఝాన్సీ, ముగ్గురు అడ్వకేట్స్ నియమించడం జరిగిందని తెలిపారు. వారు నిర్ణయించిన విధంగానే విజేతలకు హరిహర జ్యూవెలర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత గౌరీశెట్టి మునిందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.

# ఎన్నికల్లో మహిళా ఉద్యోగులు

**- భాగస్వామ్యమై ఎన్నికల ప్రశాంత నిర్వహణకు సహకరించాలి**
**- జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బతుకమ్మ సంబరాల స్పూర్తితో రానున్న శాసనసభ ఎన్నికల్లో మహిళా ఉద్యోగులు భాగస్వామ్యమై ఎన్నికల ప్రశాంత నిర్వహణకు సహకరించాలని జగిత్యాల ఎన్నికల అధికారిణి,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం సాయంత్రం స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారిణి,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష నిర్వహణలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ సంబురాల్లో జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరి బతుకులు బాగుండాలన్న లక్ష్యంతో బతుకమ్మ వేడుకలను నిర్వహించుకుంటామని,రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మతో ఆటలాడుకోవడం మన సాంప్రదాయమన్నారు.రానున్న నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పాల్గొనాలన్నారు.అంతే కాకుండా తమ ఇంట్లోని ఓటర్లు మాత్రమే కాకుండా ఇరుగు పొరుగువారికి కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించి,పోలింగ్‌లో పూర్తి స్థాయిలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్,ఎన్నికల అధికారిణి యాస్మిన్ భాష అన్నారు.అనంతరం ఉద్యోగినీలతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు.తొలుత బతుకమ్మతో మహిళలు కలెక్టర్‌కు స్వాగతం పలికారు.అనంతరం ఆయా గ్రూపులతో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,వివిధ శాఖల అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,మహిళా ఉద్యోగినిలు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు అవునన్నా కాదన్నా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయం అని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, నన్ను గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నేని సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేష్, గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మలతో ఆటపాటలతో, కోలాటాలతో ఆడుకొనుటకు అనుకూలమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు అత్యంత వైభవంగా ఆనందోత్సవాలతో ఆటపాటలతో ఉత్సాహంగా ఆడుకో నడానికి ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పనులు పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రామ్ మోహన్, భోగం వెంకటేష్, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- మృతుని కుటుంబానికి పరామర్శ..**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఎండి. నజిరోద్దిన్ అనే వ్యక్తి మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరామర్శించి తమప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 20గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులను నియామకం చేసిన కాంగ్రెస్

**మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని 20గ్రామ పంచాయితీలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలుగూరి సదయ్యల ఆధ్వర్యంలో 20మంది అధ్యక్షులకు శనివారం నియామక పత్రాలను అందజేసారు. నగురం గ్రామ అధ్యక్షునిగా పుర సంపత్‌రావు, నాగారం గ్రామ అధ్యక్షునిగా బుర్ర కుమార్‌గౌడ్, వావిలాల గ్రామ అధ్యక్షునిగా ఐలపూరం రవి, పాపక్కపల్లి గ్రామ అధ్యక్షునిగా ఒల్లాల రవి, శంభునిపల్లి గ్రామ అధ్యక్షునిగా రాచపల్లి రాజు, తనుగుల గ్రామ అధ్యక్షునిగా పోశాల శ్రీను గౌడ్, గండ్రపల్లి గ్రామ అధ్యక్షునిగా ఎర్రబల్లి తిరువతిరావు, నాగంపేట గ్రామ అధ్యక్షునిగా వంజాల హరికృష్ణగౌడ్, విలాసాగర్ గ్రామ అధ్యక్షునిగా మోరె శివ, బిజిగిరిషరీఫ్ గ్రామ అధ్య క్షునిగా గోశెట్టి నాగభూషణం, పాపయ్య పల్లి గ్రామ అధ్యక్షు నిగా వజ్జెపల్లి సంతోష్, మడిపల్లి గ్రామ అధ్యక్షునిగా ఉప్పుల సాంబశి వరెడ్డి, సైదా బాద్ గ్రామ అధ్యక్షు నిగా ఉమ్మల సతీష్‌గౌడ్, అంకు షాపూర్ గ్రామ అధ్యక్షునిగా కడిపికొండ తిరుపతిరెడ్డి, పె ద్దంపల్లి గ్రామ అధ్యక్షునిగా దొడ్డె అనిల్, కోరపల్లి గ్రామ అధ్యక్షునిగా తాళ్ళపల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లపల్లి గ్రామ అధ్యక్షునిగా బోయిని అంకూస్, జగ్గయ్యపల్లి గ్రామ అధ్య క్షునిగా నాయినేని రాజేశ్వర్‌రావు, శాయంపేట గ్రామ అధ్యక్షునిగా ఆకినపల్లి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు



రాజేశ్వర్‌రావు వెల్లడించారు. ఈ సందర ్భంగా రాజేశ్వర్‌రావు, మెలుగూరి సదయ్యలు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతున్నదని, గ్రామాగ్రామాన ప్రజలు కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకుంటున్నారని, అభ్యర్థి ఎవరైనా అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

# మున్సిపాలిటీలోని 30 వార్డుల అధ్యక్షులు నియామకం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా వార్డ్ అధ్యక్షులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల అధ్యక్షులను ఎన్నుకుని నూతన జాబితాను ప్రకటించారు. 30 వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలంగా ప్రజలలోకి తీసుకుపోవాలని నూతన వార్డు అధ్యక్షులను సూచించారు. 1వ వార్డు అధ్యక్షుడు పోతుల శ్రీనివాస్, 2వ వార్డు అధ్యక్షుడు గడ్డం రమేష్, 3వ వార్డు అధ్యక్షుడు బోనగిరి ప్రశాంత్, 4 వ వార్డు అధ్యక్షుడు బిసాడి వంశీకృష్ణ, 5వ వార్డు అధ్యక్షుడు రోమాల రాజ్ కుమార్, 6వ వార్డు ఎండి. బియా ఉల్ అలీ, 7 వ వార్డు చిన్నింటి నాగేంద్ర, 8వ గుల్లి సమ్మయ్య, 9వ వార్డు పొనగంటి రవి, 10 వ వార్డు పనికేల శ్రీకాంత్, 11వ వార్డు మెలుగూరి రంజిత్, 12 వ వార్డు తంగేళ్ళ కృష్ణమోహన్, 13వ వార్డు పోతిరెడ్డి మల్లయ్య, 14వ వార్డు గుర్రపు ప్రవీణ్, 15 వ వార్డు మైన సురేష్ కుమార్, 16వ వార్డు లోకిని అంజి, 17 వ వార్డు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, 18 వ వార్డు పందిళ్ళ శంకర్, 19 వ వార్డు సైతర శ్రీకాంత్, 20వ వార్డు దన్యాకుల మనోజ్ రెడ్డి, 21 వ వార్డు చింతల శ్రీనివాస్, 22వ వార్డు చిలువేరు రాజమౌళి, 23వ వార్డు వినిశెట్టి ప్రకాష్, 24వ వార్డు గొట్టె ప్రభుదాస్, 25వ వార్డు గందె రమేష్, 26 వార్డు గడ్డం దీక్షిత్, 27వ వార్డు దొడ్డె నవీన్, 29వ వార్డు నాగపూరి ప్రభాకర్, 30 వ వార్డు ఎండి. యూనస్‌లను నూతన అధ్యక్షులుగా నియమించారు.

# హుజూరాబాద్ వార్త



## దేవి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

శ్రీరామకృష్ణ పరమహంస ఆశ్రమ సన్నిధానంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ దుర్గా దేవి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ పరమహంస ఆశ్రమ ట్రస్ట్ నందు ప్రతిష్టాపన చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు, యూత్ సభ్యులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరారు. సిరిసంపదలతో అష్టఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గామాతను వేడుకున్నారు. అనంతరం శ్రీ దుర్గాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఫ్లెక్సీలు, బ్యానర్లు పెడితే కఠిన చర్యలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నేడు జరగబోయే సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధులతో కూడిన ఫ్లెక్సీలు, బ్యానర్లు పెట్టరాదని, అడ్వర్టైజ్మెంట్ వేయరాదని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ ఎలక్షన్ కోడ్ నిబంధనలను ఉల్లంఘించినచో ఎన్నికల నియామావళి ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ కోడ్ నియమ, నిబంధనలకు లోబడి ఉండాలని కోరారు. లేని యెడల ఎలక్షన్ కోడ్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, గూనిపర్తి, మాదన్నపేట గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలు ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ఎన్నికల ప్రచార శైలిపై నాయకులతో చర్చించిన కౌశిక్ రెడ్డి, కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జీలు, వార్డ్ ఇంచార్జీలు, శాఖ అధ్యక్షులు, ఎన్నికల ప్రచార శైలి, అనుసరించాల్సిన పద్ధతులపై నాయకులతో చర్చించారు. బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కేసీఆర్ సిఎం కావడాన్ని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. హుజూరాబాద్ లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మన సంక్షేమం పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ గురించి మనం ఆలోచించాల్సిన అవసరం లేదు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- బిఆర్ఎస్ పార్టీలో 50 మంది చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మన కోసం ఆలోచన చేయని, మన సంక్షేమం కోసం పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ గురించి మనం ఆలోచించాల్సిన అవసరం లేదని బిఆర్ఎస్ రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ పికె రామయ్య కాలనీ, ఇందిరానగర్‌కు చెందిన 50 మంది శుక్రవారం బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ సందరన్భంగా వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు దండు కోవడం కోసం, దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఆరోపణలు చేస్తూ, అలమలుకు వీలు కానీ హామీలను ఇస్తూ, నయానో భయానో ఓట్లు వేయించుకోవాలని ఇక్కడికి కొందరు ఎన్నికలు వస్తే వస్తున్నారని, వారికి డిపాజిట్ కూడా దక్కకుండా చేసి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం రాక పూర్వకం తాగు, సాగు నీరు లేక, కరెంట్ రాక ఎకరాల కొద్ది పంటలు ఎండిపోయి, రైతులు ఆకలి చావులు, ఆత్మహత్యలతో తల్లడిల్లుతున్న భయానక పరిస్థితి ఉన్న తెలంగాణలో, రాష్ట్రం సిద్ధించాక కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఆకలి చావులు లేని, ఆత్మహత్యలు లేని, పాడి పంటలు, ఆకుపచ్చని తెలంగాణాగా తీర్చిదిద్దుతున్న మహా యజ్ఞంలో పార్టీలో చేరి మీరు కూడా భాగస్వామ్యులు కావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రాన్ని సుబిక్షంగా, సంక్షేమపథంలో ముందుకు నడిపిస్తున్న సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రామగుండంలో తనను రెండవ సారి, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మూడవసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఎన్‌వి.రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు మాదాసు రామమ్మూర్తి, పర్లపల్లి రవి తదితరులున్నారు. పార్టీలో చేరిన వారిలో వేముల కొంరయ్య, నీలవేన శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్, సిద్దూ యాదవ్, మేకల పోశం, సంతోష్, పుష్పలత, లలిత, రాజేశ్వరీ, మహాలక్ష్మి, సలీమా తదితరులున్నారు.



# ఎస్సీల వర్గీకరణ జరిగినప్పుడే మాదిగల భవిష్యత్ బాగుంటుంది

**- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎస్సీల వర్గీకరణ జరిగినప్పుడే మాదిగల భవిష్యత్ బాగుంటుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని లక్ష్మిఫంక్షన్ హాల్‌లో ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద రవి కుమార్ మాదిగ అధ్యక్ష తన శనివారం జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో వెయ్యి మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికలోల అగ్ర వర్ణ పార్టీల జెండాలు మోయడం ద్వారా ఆ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల మాదిగలకు ఒరిగేదీ ఏమీ లేదని, వర్గీకరణ జరిగినప్పుడే మాదిగ జాతి బాగుపడుతుందని, వచ్చే పార్ల మెంట్ సమావేశాల్లోనే ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్ట బద్ధత కల్పించాలని, లేదంటే తెలంగాణలో బిజెపిని అడ్రస్ లేకుండా చేస్తామని, మరో 20 రోజుల్లో హైదరాబాద్‌లో జరుగబోయే మాదిగల విశ్వ రూప సభ, మాదిగల భవిష్యత్ మారుస్తుందని, ప్రపంచమంతా మాదిగల వైపు చూస్తుందని, ఆ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు కలవల శరత్ మాదిగ, మంతిని సామ్యూల్, బచ్చల రజనీకాంత్, ములుకాల శ్రావణ్, కాసిపేట రాజయ్య, మంతిని చందు, పల్లె బాబు, కన్నూరు ఓదమా, ఎస్‌కె ఫారూక్, ఈదునూరు కొము రయ్య, మడిపల్లి దశరథం, అంబాల రాజేందర్, పొట్ల రమేష్, రాజ్‌కుమార్, బుడగ జంగాల నాయకులు తూర్పాటి సమ్మయ్య, గంధం రాములు, గంధం సంపద తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి తిరుపతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యైటింక్లయిన్‌కాలనీకి చెందిన యాదగిరి తిరుపతి, పెద్దపల్లి జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ నియామ కపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడానికి సహకరించిన మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, అదేవిధంగా జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తానని తెలుపుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారికి దివ్య నృత్య హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా నృత్య ఖని ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద శాస్త్రీయ నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి ఉజ్వల, ఆమె శిష్య బృందం గురువు నర్సయ్యకు పాదాపూజ చేశారు. అనంతరం పిల్లలతో మొదట గజ్జె పూజ నిర్వహించారు. అనంతరం దుర్గాదేవికి నృత్య హారతి అనే నృత్య కూచి పూడి నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అమ్మవారికి దివ్య నృత్య హారతి ఇస్తూ గుమ్మడి ఉజ్వల చేసిన ప్రదర్శనలో శిష్యులు ప్రదర్శించే నాట్య ప్రక్రియ విధానం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. చివరగా అమ్మవారికి మంగళం పాడుతూ హారతిస్తూ నృత్య హారతి అనే నామానికి సార్థకత కల్పించారు.

# నేవీ ఉద్యోగస్తునికి జిఎం సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఇచ్చిన ఉచిత క్రీడా, స్విమ్మింగ్ ద్వారా శిక్షణ పొంది, చక్కటి నైపుణ్యాలను నేర్చుకొని ఇండియన్ నేవీలో సైలర్‌గా ఉద్యోగం పొంది, కర్ణాటకలోని విక్రమాదిత్య విమాన వాహక నౌకపై విధులు నిర్వహిస్తున్న జిడికె 2వ గని టబ్ రిపేర్ సెక్షన్‌లో పని చేస్తున్న గంగారపు లింగమూర్తి కుమారుడు గంగారపు రుషికేష్‌ను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ శనివారం అభినందించి, శాలువాతో సత్కరించారు. సింగరేణి ద్వారా ఎంతో మంది ఎస్ఐలు, కానిస్టేబుల్, ఆర్మీలలో ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారని, సింగరేణి ద్వారా ఎంతో మంది మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ టూజిఎం రాం మోహన్, పర్స నల్ ఏజిఎం లక్ష్మీ నారాయణ, ఎస్టేట్ మెనేజర్ బాలసు బ్రహ్మణ్యం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, కోచ్ కృష్ణమూర్తి తదితరులున్నారు.



## పెద్దపల్లి వార్త

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలుద్దీన్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయం గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలుద్దీన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలుద్దీన్ తన సిబ్బందితో కలిసి కుసుమ బాపు సమాధి వద్ద పూలమాలలు వేసి, కొవ్వత్తులు వెలిగించి, పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సంఘటనలలో ఉగ్రవాదులచే అసాంఘిక శక్తులచే పోరాడి ఆశువులు బాసిన అమరుల స్మారకార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీసు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రవేఖర్, ఫారూక్, మధుసూదన్, ఎఎస్ఐ రామలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, కానిస్టేబుల్స్ మల్లేష్, దేవేందర్, ప్రవీణ్, భార్గవ్, అన్వర్, రామచందర్, కనకయ్య తదితరులున్నారు.

# విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గీత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు బండారి తిరుపతి చేసిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రాంచ ంద్రం గౌడ్, జిల్లా అధ్యక్షులు భూషనవేన రమేష్ గౌడ్, యువజన జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజవీర్ గౌడ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంఘంలో సభ్యత్వం ఉన్న కొందరు సభ్యులను తొలగించడం సరికాదని అన్నారు. సంఘం సభ్యులకు తెలపకుండా వారి మద్దతు దారులకు కొత్తగా సభ్యత్వం ఇచ్చేందుకు దరఖాస్తులు చేయడాన్ని తప్పుబట్టారు. తక్షణమే సంబంధిత అధికారులు విచారణ జరిపి తొలగించిన వారి సభ్యత్వాలు పునరుద్ధరించాలని కోరారు. సమావేశంలో శ్రీరాం గోపాల్ గౌడ్, కొయ్యడ సతీష్ గౌడ్, న్యాల సంపత్, భూషనవేన మల్లయ్య, రవీందర్, మల్లయ్య, శ్రీనివాస్, కోట శ్రీనివాస్, కోట వెంకటి, కొంతం శ్రీను, సమ్మయ్య, రవి, నారాయణ, శ్రీనివాస్, తిరుపతి తదితరులున్నారు.

# కార్మికులకు దుస్తుల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తున్న ఫిట్టర్ బెజవాడ అశోక్ ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్నసందర్భంగా వర్క్‌షాప్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు శనివారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ డిజిఎం ఎర్రన్న, ఎస్ఈ రాంరెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్,ఫిట్ సెక్రటరీ సురేందర్, 16వ డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, జిఎం కమిటీ మెంబర్ చెరుకు ప్రభాకర్ రెడ్డి, కొమురన్న తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో అమ్మవారి చండీహోమం..

### తరలివచ్చిన భక్తజనం.. మహా అన్నదానం విజయవంతం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



జమ్మికుంట, ప్రభాత వార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వారం రోజుల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు, గ్రామాల పరిధిలో పెద్ద సంఖ్యలో ప్రతిష్టించిన దుర్గామాత మంటపాల వద్ద ఏడోవ రోజు శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో మహా చండీహోమం నిర్వహించారు. అందులో భాగం గానే జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అమ్మవారి మంటపం వద్ద నిర్వాహకులు ఆకాశ మంత పద్దిళ్లు వేసి, భూదేవంత వేదికలపై అమ్మవారికి హోమాలు నిర్వహించారు. అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో కన్నుల పండుగగా అలంకరించారు. సప్త వర్ణాల పుష్పాలతో దుర్గామాత మంటపం దేదివ్యమానంగా వెలిగిపోయింది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి దంపతులు, వార్డు కౌన్సిలర్ నరేష్ దంపతులు హోమంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో జమ్మికుంట ప్రాంతం సుఖసంతోషాలతో సుభిక్షంగా విరాజిల్లాలని, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రధాన అమ్మవారి పూజరులు సముద్రాల ప్రసాదాచార్యులు, సముద్రాల కిషోరాచార్యులు, హర్షవర్ధనచార్యుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారి మంత్రోచ్ఛరణలు మూడు గంటల పాటు కొనసాగాయి. అనంతరం ఆశేషంగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆ తదనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని మంటప నిర్వాహకులు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కె విజేందర్‌రెడ్డి, కె రవిచందర్‌రెడ్డి, సధాకర్, సాంబశివరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంతోపాటు మండలంలోని మైదబంద, పోతారం, హరిపురం, కేశనపల్లి గ్రామాల్లో పలువురు బాధిత కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా పలువురు అనారోగ్య బాధితులను కూడా జడ్పీ చైర్మన్ పరామర్శించారు. ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, నూనె కుమార్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని బతికపల్లి, ఐత్‌పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ మండల అడ్వైజర్ కమిటి అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం అధ్వర్యంలో కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో బతికపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుంకె రాజయ్య, ఐత్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడిమ్యాల మల్లయ్య లకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీటీసీ తోట మోహన్ రెడ్డి, నాయకులు ఎండి. రహీం, సంజీవ రెడ్డి, మడిగల తిరుపతి, పోచంపెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీకి వీడ్కోలు

రామగిరి-ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ పర్యటనకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత రాహుల్ గాంధీ కి విమానశ్రయంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబూ ఆద్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్‌పూర్ మండల కన్వీనర్ ఎస్.ఎస్ అన్వర్, నాగేపల్లి మాజీ సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డిసిపి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మైలబత్తుల చేతన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి డిసిపిగా డాక్టర్ మైలబత్తుల చేతన శనివారం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వార్త ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలో డాక్టర్‌గా సంవత్సరం కాలం పాటు పని చేశానని, అనంతరం 2016 సంవత్సరంలో హైదరాబాద్ కమీషనరేట్‌లోని ఈస్ట్ జోన్‌లో అసిస్టెంట్ కమీషనర్‌గా రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించానని, అలాగే నారాయణపేట ఎస్పీగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. అదేవిధంగా ఎసిబి జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించానని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డిసిపిగా బదిలీ అయ్యానని వార్త ప్రతినిధితో తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛ శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో ప్రలోభ రహిత ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని డిసిపి డాక్టర్ మైల బత్తుల చేతన తెలిపారు. కాగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన డిసిపి మైలబత్తుల చేతనను పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, స్వాగతం పలికారు.

## ఎస్సై సంజీవ్ సేవలు మరువలేనివి

### కరీంనగర్ రూరల్ ఏసీపీ కర్ణాకర్‌రావు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ గ్రామానికి చెందిన ఎస్సై సంజీవ్ సేవలు పోలీసులు మరువలేనివని కరీంనగర్ రూరల్ ఏసీపీ కర్ణాకర్‌రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎస్సై సంజీవ్ విగ్రహానికి ఏసీపీ కర్ణాకర్‌రావు సమాజ శ్రేయస్సు కోసం విధినిర్వహణలో ఎస్సై సంజీవ్ తన ప్రాణాలను అర్పించారని ఆయన సేవలను కొనియాడారు. ఎస్సై సంజీవ్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై భాస్కరచారి, రాజయ్య, పోలీస్ సిబ్బంది, అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో అవగాహన ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపు వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ పి.మధూకర్ రెడ్డి, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్, రాఘవాపూర్ వైద్యాధికారి డాక్టర్ లావణ్య, వైద్యాధికారులు, ఇతర అధికారులు డాక్టర్ మహేందర్, ఎస్.వెంకటేశ్వర్లు, టి.రాజేశం, సాంబయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.




చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం (కుర్మ) లచ్చయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందగా, మృతుని కుటుంబాన్ని డిసిసి అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ పరామర్శించారు. చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్‌కు లచ్చయ్య మామ కావడంతో పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, న్యాత లడ్డూ, దాసు, వట్టిమల్ల రవి ఉన్నారు.

# బిఆర్ఎస్ అహంకారాన్ని ప్రజలు గమనిస్తున్నారు

– సేవ చేసేది ఎవరో... ప్రజలకు తెలుసు

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్

<u>చందుర్తి, ప్రభాతవార్త.</u>



స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నది ఎవరని, ఆ విషయం ప్రజలకు తెలుసునని వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటా ప్రచార కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఒక్క సారి ఆదరించాలని, చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కు, ముఖం తెలియని వాళ్లు ఈ ప్రాంతానికి వచ్చి మాపై వాడు వీడు అనే దురుసు పదజాలాన్ని వాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ అహం కారాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించామని, అబద్ధపు మాటలు చెప్పి మభ్య పెడుతున్నరు తప్ప మీదు అందించిన నీళ్లు ఎంత ఆయకట్టుకు నీరందిందో ప్రజలకు, రైతులకు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చందుర్తి మండలంలోని డ్యాంను జోగాపూర్, రుద్రంగి, నాగారం చెరువు పనులు ఎప్పుడో పూర్తి చేశామని అన్నారు. వడ్ల కల్లాలలో బస్తాకు నాలుగు కిలోలు రైతుల నుంచి దోపిడీ చేసినప్పుడు మీరందరూ ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే మూడు నెలల ముందు వచ్చి కార్పొరేట్ క్యాంపుల పేరిట ఆర్భా టాలు చేయగానే నమ్మే వారు ఇక్కడ ఎవరూ లేరని అన్నారు. నాలుగు సార్లు ఓడిపోయిన ప్రజల మధ్యనే ఉన్నామనీ, మీలాగా ఒక ప్రాంతంలో ఓడిపోయి మరో ప్రాంతానికి వెళ్లి అధికారం కోసం ఆరాట పడలేదని అన్నారు. విదేశాలలో, పట్టణాలలో ఉన్న మీ ఆస్తులను కాపాడుకోవడం కోసం ఎమ్మెల్యే పదవీ ఆకాంక్షతో వచ్చిన వారిని ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. మా ప్రాంత ప్రజలకు ఉన్న సమస్య లపై నిరంతరం పోరాడి, వారికి సేవ చేయాలని తపనతో నేను ముందుక వెళ్తున్నానని, ప్రజలు గమనించాలని, ఇప్పటికే పరాయి దేశపు వ్యక్తిని గెలిపించుకొని చాలా వెనుకబడిపోయామని, ఇప్పుడు మళ్లీ ముక్కు ముఖం తెలియని పట్టణపు బాబులు వస్తే వారికి ఎలా ఓటు వేద్దామో ఆలోచన చేయాలని కోరారు. మీ బిడ్డగా, మీ పల్లె టూరు బిడ్డగా నేను మీ అందరి సమస్యలు తెలిసిన వాడిగా మీ మధ్యలో ఒక అవకాశం ఇవ్వాలని అన్నారు. వాడు వీడు అనే పదాలను బిఆర్ఎస్ నాయకుల లాగా వాడటం మా సంస్కృతి కాదని అన్నారు. గత 14 సంవత్స రాలుగా మాకు ఎలాంటి అధికారం లేదని, మేము ప్రజా సమస్యలపై పోరాడు తున్నప్పుడల్లా ప్రశ్నించే గొంతుకగా ప్రజల వైపున నిలబడ్డప్పుడల్లా ఎవరు ఎవరిపై ఎన్ని కేసులు పెట్టారో ఒకసారి వాటిని పునరాలోచన చేయాలని అన్నారు. అంతకు ముందు ఈ ప్రాంతాన్ని మీరే పరిప లించారని, మళ్లీ ఇప్పుడు 14 సంవత్స రాలుగా మీరే అధికారంలో ఉన్నారని, మాకు అధ కారమే లేదన్న విషయాన్ని గమనించాలని అన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ వ్యాఖ్య లను ఖండించారు. వినోద్ కుమార్ కూడా స్థానికేతరు డేనన్న విషయాన్ని మరిచిపోయి మాట్లాడటం సిగ్గు చేటని, తెలటంగాణ గాలిలో గెలిచినట్లు కాదు మళ్లీ ఈ ప్రాంతంలో మీరు పోటీ చేసినప్పటికీ కూడా ఇదే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఈ ప్రాంతంతో సంబంధం లేని వాళ్లు మాపై మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి లేని పోని ఆరోపణలు చేస్తూ తనపై బురద చల్లాలని చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని, ఒక్కసారి ఆలోచించి రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలు పులి రేణుక సత్యం, మ్యాకల గణేష్, సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు గొట్టే ప్రభాకర్, వేల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, బీమ రాజు, కనకరాజు, లింగంపల్లి అజయ్, దూది శ్రీనివాస్ రెడ్డి, దారం రామచంద్రం, పులి నారాయణ, పులి నరేష్, దేవుడు మల్లేశం, దెబ్బేటి వెంకటేశం, చిలుక భూమేష్, ఉలిచే ఆంజనేయులు, ఇందురీ రాజిరెడ్డి, ఉలిస ప్రసాద్, పర్శ రాం, రాజు, జీవన్, రెడ్డి, కిట్టు, లక్ష్మణ్, మురళీ, నర్సయ్య తదితరులున్నారు.

# బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

– కెసిఆర్ బొమ్మతో మంత్రి కెటిఆర్ మరోసారి గెలవాలని చూస్తున్నారు

– ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తీసుకు వచ్చి మరోసారి మంత్రి కెటిఆర్ గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజా క్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొనానరు. ఇక్కడి సహజ సంపాదన దోచుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నలుగురు పెద్ద మనుషుల వల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతుందని మంత్రి కెటిఆర్ వాపోయారని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సామాన్య మానవుడు కలవలేని పరిస్థితి ఉందని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బిఆర్ఎస్ నాయకులకు వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు అందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. మంత్రి కెటిఆర్ మున్సిపల్, ఐటి మంత్రిగా పని చేసిన ఒక్క నిరుద్యోగునికి కూడా న్యాయం జరగలేదని అన్నారు. బతుకమ్మ చీరలలో కోట్ల రూపాయల స్కాం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్‌ను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మునిగల రాజు, గుగ్గిళ్ల శ్రీకాంత్, పరుశ రాములు, భరత్, సర్వయ్య, ఎగుర్ల ప్రశాంత్, బాలసాని శ్రీనివాస్, నాగరాజు, బాలు, మహిపాల్ రెడ్డి, బలరాం గౌడ్, హారిక తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి... రుణం తీర్చుకుంటా

– ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

<u>వేములవాడ, ప్రభాతవార్త.</u>

ఒక్క అవకాశం ఇవ ్వండి... మీ రుణం తీర్చుకుంటానని ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం హరిమల పంక్షన్ హాల్‌లో ముస్లిం మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనంలో ఉండే నాయకుడు కావాలా, నగరంలో ఉండే నాయకుడు కావాలా మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మీ బిడ్డగా వస్తున్న ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపమని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మైనారిటీ నాయకులు సాబీర్, రజాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మాజీ ఎంపిపి రంగు వెంకటేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, ఎర్ర శ్రావణ్, కోలకాని రాజు, మైనారిటీ నాయకులు రజాక్ సాబీర్, షేక్ ఫిరోజ్, యూసుఫ్ అన్వర్, చాంద్, యునూఫ్ రెహమాన్, రిజ్వాన్, ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## తిరిగి సొంత గూటికి గంజి జైపాల్ రెడ్డి

<u>వేములవాడ టౌన్, ప్రభాతవార్త.</u>



గంజి జైపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గంజి జైపాల్ రెడ్డి శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన గంజి జైపాల్ రెడ్డికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంజి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి సాయ శక్తుల కృషి చేస్తానని, వేములువాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, కోలకాని రాజు, వస్తాది కృష్ణ, గుర్రం తిరుపతి, మూల కిషోర్, కోయల్ కార్ మస్తాన్, తంగేళ్ల గణేష్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బోయినపల్లి వినోద్ కుమార్

– గడప గడపకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీకిఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించాలని కార్యకర్తలకు పిలుపు

– కాంగ్రెస్, బిజెపిల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దు

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యలతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ భార మెజారిటీతో గెలిచేలా బిఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గడప గడపకు వెళ్లి మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించేలా పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలని అన్నారు. అంతకు ముందు కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ ఎంపీగా పోటీ చేయనున్న వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను నాయ కులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, జడ్పి టిసి పుర్మని మంజూల, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, ఫ్యాక్స్ చైర్మన్‌లు బండి దేవదాస్, కొడూరి భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగమామిడి వెంకట రమణా రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు పుర్మని లింగారెడ్డి, అంకరాపు రవీందర్, మదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# నగదు,బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటించాలి

**డబ్బు,బంగారం సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలి**

**ఎన్నికల సమయంలో సీజ్ చేసే నగదు,విచారణ తర్వాత**

**విడుదల చేసే డబ్బు వివరాలు ప్రెస్‌కు అందించాలి**



*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :*

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు,బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్,రాష్ట్ర డిజిపి అంజనికుమార్,ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై పిర్యాదులు,ఎంసిఎంసి,నగదు,బంగారం పట్టివేత,సి విజిల్‌యాప్,తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులను తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు.ఎన్నికల ప్రచారం సంబంధించిన సమావేశాలు,సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థుల నుంచి సువిధ యాప్‌ద్వారా,ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని,క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో,వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి ధృవీకరించాలని,ప్రతి రోజూ ఎంసిఎంసి ధృవీకరించాలని,ప్రతి రోజూ ఎంసిఎంసి సువిధ యాప్,ఆఫ్‌లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు.ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు,బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులను సంపూర్ణ అవగాహన కల్పించాలని,నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు ,బంగారం వివరాలు ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు.సీజ్ చేసిన బంగారం నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు.సదరు నగదుపై వచ్చే అపీల్‌లను సంబంధిత గ్రీవెన్స్ సెల్,ఐటీ అధికారులు,పరిశీలించి నిబంధనలు,ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు.నంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఎన్నికల తనిఖీ టీమ్‌లు అప్రమత్తంగా ఉండి,అక్రమంగా రవాణా చేస్తున్న నగదు,మద్యం,సరుకులను పట్టుకొని సీజ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు,ఆర్డీవో రాజేశ్వర్,నరసింహమూర్తి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎల్‌ఎం కొప్పుల

**చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలతఈశ్వర్**

*గొల్లపల్లి,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాముపల్లి గ్రామంలోని దుర్గా భవాని ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని,మహా చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్నేహలతను శాలువాతో సన్మానించి అమ్మవారి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ఉపసర్పంచ్ యేలేటి ఆశిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు వాసం మురళి,వల్లెర్ల వినయ్‌గౌడ్,పొన్నం శివ,బిఆర్ఎస్ మండల యూత్ కన్వీనర్ రాంచందర్‌రెడ్డి,మండల ఉపాధ్యాక్షుడు సల్లూరి శోభన్‌గౌడ్,దీక్షా స్వాములు,నాయకులు అగునూరి వినోద్,గడ్డం రాజేందర్‌రెడ్డి,గడ్డం మహేష్,గడ్డం రమేష్,యేలేటి ప్రకాష్‌రెడ్డి,గాజుల శ్రీనివాస్,బొల్లం లక్ష్మి,దీక్ష స్వాములు,నాయకులు పాల్గొన్నారు.

## పండుగలకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

*సూర్యాపేటక్రైం, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*



దసరా పండుగకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే, పండగ ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలందరికీ పండుగ శుభ కాంక్షలు జిల్లా ఎస్పీ రాహెల్‌హెగ్డే తెలిపారు. పట్టణాల నుండి, మండల కేంద్రాల నుండి సొంత గ్రామాలకు, దూ రప్రాంతాలకు ఉత్సవాల అద ృష వెళ్లేవారు వారి ఇంటి వద్ద తాళం పెట్టాలని, ఇంటి ప్రక్కల వారికి సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాలను యాక్టివేట్ చేసుకోవాలని కోరారు. అత్యవసర సమయాలలో పోలీస్ సేవలు కోసం డయల్ 100కు పోన్ చేయాలని తెలిపారు.

## ముచ్చటగా మూడవ సారి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*ఆలేరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*



ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని 8వ వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మీ, సంతోష్ అన్నారు. శనివారం రోజున ఆలేరు మున్సిపల్ 8వ వార్డు భరత్ నగర్‌లో సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి గురించి ప్రతి ఓటరుకు వివరిస్తూ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నారాయణ సిద్దులు, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, చింతకింది శ్రీనివాస్, వార్డు మహిళా అధ్యక్షులు భానుమతి, యూత్ ప్రధాన కార్యదర్శి అందె భరత్, మీడియా కన్వీనర్ బాసని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి

*సిరిసిల్ల టౌన్,(ప్రభాతవార్త) :*



సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజక వర్గంలోని ఇతర పార్టీలో వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అహ్వానించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో బడుగు బలహీన,మైనార్టీ వారిందరి సంక్షేమమే ధ్యేయం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, సూర దేవరాజ్,బాలరాజు, శివప్రసాద్,ఎల్లప్ప,యెల్ల లక్ష్మినారయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరీ దేవిగా కనకదుర్గ

*పెన్‌పహాడ్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*

కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఏడవ రోజు శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోకి కనకదుర్గ ఆలయంలో హైదరాబాద్ వాస్తవ్యులు ప్రొఫెసర్ బొందుగులపాటి మదుసుదన్‌రావు దంపతులు సుమారు రూ.25 వేల విలువ చేసే బంగారం బొట్టు బిళ్లను కనకదుర్గ అమ్మవారికి స్థానిక వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మకు సమర్పించారు. అలాగే హైదరాబాద్ వాస్తవ్యులు కిరణ్ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ కిరణ్‌కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాల మరవలేనివి

*సిరిసిల్ల టౌన్,(ప్రభాతవార్త) :*



పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని 17వ బెటాలియం కమాండెంట్ శ్రీనివాస్ అన్నారు.శనివారం సర్దాపూర్ బెటాలియంలో స్మృతి పరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాల వేసి ఘనమైన నివాళ్ల అర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ 1959సంవత్సరంలో భారత్ చైనా సరిహద్దుల్లో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు.అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్,పార్థసారథి,అడ్మినిస్ట్రేవ్ అఫీసర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం సమన్వయంతో పనిచేస్తాం

*ఆలేరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త):*

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం సమన్వయంతో పనిచేస్తాం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం రోజున స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను సంక్షోభం నెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కార్యకర్తలు ఆరు గ్యారెంటీ కార్డులు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు




# రాహూల్‌గాంధీ యాత్రకు మంథనిలో జననీరాజనాలు పలికారు

## జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణలు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ బస్సు యాత్రకు 70కిలోమీటర్ల మేర జనం జేజేలు పలుకుతూ నీరాజనాలు పలికారని దీనిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టిపిసిసి ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు శశిభూషణ్‌కాచే, ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే రాహూల్‌గాంధీ బస్సుయాత్ర షెడ్యూల్ రాగా ఫోన్లద్వార సమాచారంతోనే అధికారపార్టీకి దిమ్మతిరిగేలా జన ప్రబంజనం చూసి మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారు అన్నారు. రాహూల్‌గాంది మంథనికి వచ్చిన సందర్భంగా పివినరసింహారావు విగ్రహానికి పూలమాల వేయలేదని మాట్లాడటం వారి అవగాహన రాహిత్యం బయటపడిందన్నారు. ఎన్నికల సమయంలో పివి విగ్రహానికి ఏవిధంగా పూలమాలలు వేస్తారని వారు ప్రశ్నించారు. పివి నరసింహారావు ఆలోచనవిధానాన్ని తాము పూర్తిగా ఆచరిస్తున్నామని అన్నారు. పివి నరసింహారావు భూములను పేదలకు దానం ఇచ్చిన ఘనత పివికి దక్కుతుందన్నారు. నేడు బిఆర్ఎస్ ప్రభుత ్వంలో భూసంస్కరణలు అమలు అవుతున్నాయా అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వందల ఎకరాల ఫాం హౌజ్‌లు కట్టుకున్న చరిత్ర మీది అన్నారు. మంథని నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో అక్రమంగా




సంపాదించిన డబ్బును పంచిపెట్టడానికి బిఆర్ఎస్ సిద్దంగా ఉందన్నారు. మంతని నియోజకవరంలో అధికారులు ఎని ్నకల నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిసు ్తన్నారని వారు అన్నారు. వీరిపైన పిర్యాదు చేస్తామన్నారు. ఇసుకక్వారీల మూలంగా ధ్వంసమైన రోడ్ల నిర్మాణానికి రరూ. 160కోట్లు మంజూరు కాగా 5శాతం ఎక్కువగా నలుగురు కాంట్రాక్టర్లు అప్పగించి రూ.9కోట్లు ముడుపులు స్థానిక బిఆర్ఎస్ నాయకుడు తీసుకున్నాడని ఇవి వచ్చే ఎన్నికల్లో ఓటర్లకు పంచి పెట్టడానికి సిద్దంగా ఉన్నారని వీటిపైన ఆధారాలతో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా మంథనిలో పుట్టలింగ్గ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు పైన చేసిన పిర్యాదు మేరకు దానిని అధికారులు నిలిపివేశారన్నారు. బిఆర్ఎస్ నాయకుల అరాచకాలను ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికికి తిరిగి చెపుతామని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీనుండి కాం గ్రెస్ పార్టీకి వచ్చే వారిపైన తప్పు ్డు ఆరోపణలు చేయటం సరి కాదన్నారు. ఎన్నికల్లో అధి కారులు నియమనిభంధనలకు అనుగుణంగా విధులు నిర్వ హించాలని లేని పక్షంలో తాము ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మంథని ని యోజకవర్గం ప్రజల అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అందగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని వారు అన్నారు. ఈ సమవేశంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, మంథని మండల వైస్ఎంపిపి కె. స్వరూప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలు శివ, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆజీంఖాన్, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్అహ్మద్, పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలు నూరు అసెంబ్లీ సీట్లు లక్ష్యం

## లండన్‌లో కాంగ్రెస్ నాయకులతో శ్రీధర్‌బాబు వీడియో కాన్ఫరెన్సు

మంథని - ప్రభాతవార్త

కా ం గ్రెస్‌పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలతో 100 అసెంబ్లీసీట్లు గెలిచే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలోకి వచ్చిందని దీనికి అన్నివర్గాల ప్రజలు ఆదరిస్తున్నా ్నరని గల్ ్ఫ సంక్షేమ బోర్డు ఎన్నారై సెల్ ఏర్పాటుపైన మ్యానిఫెస్టోలో పొందుపరచే విధంగా చూస్తామని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం లండన్ ఎనా ్నరై యూకే సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా శ్రీధర్‌బాబు వీడియో కాన్ఫరెన్సు ద్వార వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువత, మహిళ, రైతులకు ఇవ్వబోయే సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థుల కోసం రూ. 5లక్షల ఎటిఎం కార్డు, రూ. 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా, ప్రభుత్వంలోకి రాగానే డిఎస్సీ ఏర్పాటుచేసి బారీ సంఖ్యలో



ఉద్యోగాలను భర్తీ చేయటం జరుగుతుందన్నారు. టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోకన్వీనర్‌లు రంగు సుధాకర్‌గౌడ్, రాకేష్ బిక్కుమండ్ల, మంగళారపు శ్రీధర్, అడ్వయిజరీ బోర్డు సభ్యులు గంగసాని ప్రవీణ్‌రెడ్ ్డి, కార్యదర్శి శ్రీధర్‌నీలా, మహిళావిభాగం కోఆర్డినేటర్ మేరీ, టిపిసిసిస ఎన్నారై సెల్ సభ్యులు శీలం శ్రీనివాస్‌రెడ్డి, అజేయ్, కళ్యాణ్, సయ్యద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దుర్గామాతకు బోనాల సమర్పణ

ధర్మపురి,ప్రభాతవార్త :



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురికి చెందిన నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శనివారం మహిళలు అధికసంఖ్యలో బోనాలు సమర్పించారు.సాయంత్రం వేళలో మహిళలు బోనాలతో స్థానిక శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం వద్దకు చేరకున్నారు.ఆలయం ముందు నుండి పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి దుర్గామాతకు సమర్పించారు.అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన దుకాణాలు సీజ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి,పి.శ్రీధర్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి మండలం,కట్లకుంట గ్రామంలోని అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ సిఐ యస్.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి గోలి రమేష్ అనే వ్యక్తి వద్ద నుండి 62.55 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి మద్యం విలువ 68,805 రూపాయలు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు రవి,సరిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాహూల్‌గాంధీ యాత్రను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలో రాహూల్‌గాంధీ విజయభేరి బస్సుయాత్రను మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు మండలంలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మంథనికి తొలిసారిగా వచ్చిన రాహూల్‌గాంధీకి మహిళలు, రైతులు, ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో తరలివచ్చి ఊహించిన దానికన్న ఎక్కువగా విజయవంతం చేశారని ఆయన అనా ్నరు. ఇదే సూ ్ఫర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయానికి కృషిచేయాలని ఆయన కోరారు.

# మంథని ఆర్టీసీ డిపోలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మంథని - ప్రభాతవార్త



దేవీ నవరాత్రులను పుర ్స్కరించుకుని మంథని ఆర్టీసీ డిపోలో శనివారం దుర్గామాతకు ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు. గ్యారేజీ ఇంఛార్జీ బుగ్గ రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆఫ్ సెంూ పరిండెంట్ ప్రసన్న, హె డ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సెక్షన్ బికె స్వామి, ఉద్యోగులు కొండాల్‌రెడ్డి, ఈ.కృష్ణ, మనో హార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరువీరులకు ఘనంగా నివాళులు

మంథని - ప్రభాతవార్త



పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పపురస్కరించుకుని శనివారం మంథని పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసుస్టేషన్ ముందు ఉన్న అమరవీరుల స్తూపం వద్ద ఎస్సై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు చేసిన త్యాగాలను వివరించారు. అమరవీరుల స్ఫూర్తితో పోలీసు సిబ్బంది మరింత ఉత ్సాహంతో విధినిర్వాణలో పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై రాణి, ఎఎస్సై, తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.4.30 లక్షలు సీజ్ చేసిన పోలీసులు

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో మండల ఎస్సై తిరుపతి తనిఖీలు నిర్వహిస్తుండగా పోచంపేట గ్రామంలోని వాటర్ ట్యాంక్ దగ్గర ఎపి 15 టిఎ 2599 అను ఆటోను చెక్ చేయగా అందులో పోచంపేట్ గ్రామానికి చెందిన శీలం లలిత దగ్గర రూ.4.30 లక్షలు లభించినట్లు ఎస్సై వెల్లడించారు.ఇట్టిరూపాయలు సారంగాపూర్ ఎఫ్ఎస్‌టి టీమ్ ఇంచార్జ్ శ్రీధర్‌కు అప్ప జెప్పినట్లు ఆ రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కోరుట్లలో పూలవనం

**- ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన నాయకులు**
**- బతుకమ్మను అందంగా పేర్చి ఆటలాడిన ఎమ్మెల్సీ కవిత**





**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణ ప్రాంత పండగల విశిష్టతలు ప్రపంచానికి తెలిసే విధంగా, బతుకమ్మ పండగను ప్రపంచానికి చాటి చెప్పిన ఎమె ్మల్సీ కల్వకుంట్ల కవితకు కోరుట్ల బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమె ్మల్సీ కవిత మొదటగా స్థానిక కోరుట్ల ప్రసాద్ సెలక్షన్ అధినేత బాలె నర్స య్య, మధ్యాహ్నం 2గ ంటలకు వాసవీ కళ్యాణం మండపంలో, ప్రశాంత్, సుజాత, పిన్నంశెట్టి ఆనంద్, బొమ్మ రాజేశం ఇండ్లలోకి వెళ్లి బతుకమ్మలను అందంగా పేర్చి ఆటలాడారు. కోరుట్లలో పెద్ద ఎత్తున బతుకమ్మలను తయారు చేయడం, ఎమె ్మల్సీ కవిత పలు బతుకమ్మ పాటలను పాడగా కోరుట్ల పట్టణ పూలవనంగా మారింది. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మెన్ దావ వసంత, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల, మెట్‌పల్లి మున్సి పల్ చైర్మెన్ అన ్నం లావణ్య, సుజాత, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, పట్టణాధ్యక్షుడు అన ్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లతో పాటూ పలు వార్డుల కౌన్సి లర్లు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వృథా కావు

**- అమరవీరుల త్యాగనీరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం**
**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**చందుర్తి, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల త్యాగాలు ఏనాటికి వృథా కావని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద శనివారం జిల్లా యంత్రాంగం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రజల ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతీ సందర్భాల్లోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరవయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959 సంవత్స రంలో సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హ్యాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, చైనా ఆర్మీ మన వారిపై దాడి చేసి, 10మందిని హత మార్చిందని అన్నారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతీ ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా ప్రభుత్వంపాటిస్తుందని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వను పోలీస్ ఫ్లాగ్ డేగా జరుపుకుంటున్నామని, పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతీ ఒక్కరికి చేరుతుందని, ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి, పోలీసు శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుంచి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాతాత్పరతతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసు త్యాగాలు వెలకట్టలేనివని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతీ ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికకి పైగా పోలీసులు అసువులు బాసారని అన్నారు. వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని అన్నారు. పోలీసుల త్యాగ నీరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరులైన కుటంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళి అర్పించారు. కలెక్టర్, ఎస్పీలు త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ, కార్య నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సంక్షేమం చూడటం, వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను పూర్తి స్థాయిలో అందజేసి, వారికి మానసిక బలం చేకూర్చడమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి, తామరగి మనకు, మన సమాజానికి శాంతి స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరోమారు అమరీరులు అయిన పోలీసు త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లా భాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్స వం వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్ర చారి, రవి కుమార్, సిఐలు కిరణ్ కుమార్, కరుణాకర్, కృష్ణకుమార్, ఉపేందరన్, సదన్ కుమార్, శశిధర్ రెడ్డి, ఆర్ఐలు యాదగిరి, మధూకర్, రమేష్, ఎస్ఐలు పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రామ్‌లీల వేడుకలకు ముస్తాబవుతున్న స్టేడియం





**రామగిరి-ప్రభాతవార్త:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రతి యేటా నిర్వహించే రామ్‌లీల వేడుకలకు సెంటినరీకాలని లోని రాణీరుద్రమదేవి స్టేడియం ముస్తాబవుతుంది. ప్రతియేడు లాగే ఈ సంవత్స రం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించడానికి రామ్‌లీల పనులు చురుగ్గా సాగుతున్నాయి. దసరా రోజు రాత్రి 7గంటలకు జడ్పీచైర్మన్ పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో రావణ వధతో పాటు నాగసర్పాలు, మల్లె పందిరి, బాంబుల చెట్టు, విజిలన పందిరి, రాకెట్ల మోతతో సెంటినరికాలని పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదం పంచనున్నారు. ఈ వేడుకలను తిలకించడానికి రామగిరి, కమాన్‌పూర్, మంథని మండలాల నుండి సుమారు 6వేల మంది నుండి 8వేల మంది వరకు హాజరవుతుండగా ఎన్నికల వేళ కావడంతో ఈ సంవత్స రం సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఆహుతలందరూ వేడులను తిలకించడానికి నిర్వాహకులు రెండురోజులుగా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం సమీకృత కార్యాలయంలో జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసిఎంసి, మీడియా, సెంటర్‌ను, విజిల్ కంట్రోట్ రూం 1950 సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును కలెక్టర్ అనురాగ్ జయంతి, అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిస్వాక్షపాతంగా స్వేచ్ఛాయిత ప్రశాంత వాతావరణంలో జరగడంలో సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం ఎంసిఎంసి మీడియా సెంటర్ కీలక పాత్ర అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం బాధ్యులు మహమ్మద్ రఫీ, మీడియా సెంటర్ బాధ్యులు డిపిఆర్‌వో మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి వారు సమాజానికి అందించిన సేవలు వెలకట్ట లేనివని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం(ఫ్లాగ్ డే) సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో స్మృతి పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, రాజన్న జోన్ డిఐజి, కె.రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పోలీసు అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సి న బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సా య్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవం జరుగుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్న వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 47 మంది పోలీసులు అసాంఘిక శక్తులపై జరిపిన పోరులో ప్రాణత్యాగం చేశారని వివరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరిస్తున్నామని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. శోక్ శాస్త్ర ద్వారా పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. గత 2022 అక్టోబర్ నుండి ఈ సంవత్స రం ఆగస్టు 1 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన 189 మంది పోలీసుల పేర్లను ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ(పరిపాలన) సి.రాజు చదివి వినిపించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్‌కు ఆర్ఐ ఎం.సురేష్ కమాండర్‌గా వ్యవహరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ(శాంతిభ్రదతలు), ఏసీపీలు, నరేందర్, కరుణాకర్‌రావు, జీవన్ రెడ్డి, కాశయ్య, మాధవి, శ్రీనివాస్, విజయకుమార్, ప్రతాప్, సర్వర్, వేణుగోపాల్, ఎస్బిఐ వెంకటేష్ తదితర పోలీస్ అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.